

మోదీ పర్యటన నేపథ్యంలో
రేపు ట్రాఫిక్ ఆంక్షలు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



ఈనెల 18న శ్రీవారి ఆర్జిత సేవా
ఆగస్టు నెల టికెట్ల కోటా విడుదల

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 73 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 10-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## సీఎం సువేందు అధికారికి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు

ప్రజల విజయమని వ్యాఖ్య



- ★ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సువేందు అధికారి
- ★శ్యామా ప్రసాద్ ముఖర్జీ గడ్డపై బీజేపీ అధికారం చేపట్టడం గొప్ప నివాళి అన్న పవన్
- ★ఈ విజయం కార్యకర్తల దశాబ్దాల పోరాటానికి దక్కిన గౌరవమని వ్యాఖ్య

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. సీఎంగా - మిగతా 2 లో

# ఏపీ ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు

తొలి స్థానం ఎవరిదంటే..!

- పాలనలో వేగం పెంచేందుకు ఫైళ్లను 24 గంటల్లో క్లియర్ చేయాలని సీఎం సూచన
- ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడుకు మొదటి ర్యాంకు
- పనితీరులో వెనుకబడ్డ మంత్రులు సవిత, పయ్యావుల, కొల్లు రవీంద్ర
- సీఎస్ సాయిప్రసాద్ పనితీరును ప్రత్యేకంగా అభినందించిన చంద్రబాబు
- ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో మంత్రుల ర్యాంకులను ఇకపై బహిర్గతం చేయవద్దని నిర్ణయం




పాలనలో వేగం పెంచడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. కీలకమైన ఫైళ్లను 24 గంటల్లోపు పరిష్కరించాలని, అప్పుడే ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతుందని స్పష్టం చేశారు.

## పవన్ కల్యాణ్ సీఎం స్థాయి నేత

కానీ బీజేపీతో చేరింది అందుకే!



- ★డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తనకు సానుకూల దృక్పథం ఉందన్న ఉండవల్లి
- ★బీజేపీతో పవన్ చేరడం రాజకీయ అవసరమేనని వ్యాఖ్య
- ★జగన్‌ను గద్దె దించాలనే ఉద్దేశంతోనే పవన్ కూటమికి మద్దతిచ్చారని విశ్లేషణ
- ★పవన్‌కు సనాతన ధర్మం కంటే కమ్యూనిస్ట్ సిద్ధాంతాలే ఎక్కువ తెలుసన్న ఉండవల్లి
- ★పవన్ కల్యాణ్ ఒక ముఖ్యమంత్రి స్థాయి నాయకుడని కితాబు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తనకు సానుకూల దృక్పథం ఉందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. అయితే, - మిగతా 2 లో

# తమిళనాడులో ముగిసిన ఉత్కంఠ

- ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే విజయ్‌కి లైన్ క్లియర్..
- టీవీకే పార్టీ అధికారం చేపట్టకుండా కావాలని అన్ని పార్టీలు
- ఏకమై కుట్రలు చేస్తున్నాయని తమిళనాట చర్చలు జరుగుతున్నాయి
- ఈ క్రమంలో టీవీకే అధినేత వీసీకేతో జరిపిన చర్చలు ఫలప్రదం అయ్యాయి
- దీంతో ఉత్కంఠకు తెర పడినట్లైంది




తమిళనాడు రాజకీయాలు దేశంలోనే హాట్ టాపిక్ గా మారాయి. టీవీకే పార్టీకి ప్రజలు 108 స్థానాలు ఇచ్చిన కూడా మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటు కష్టతరంగా మారింది. గత నాలుగు రోజులు

## బీజేపీ తొలి సీఎంగా ప్రమాణం

బంగాల్ లో 'సువేందు' శకం



- ⌘బంగాల్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారి
- ⌘హాజరైన ప్రధాని మోదీ, ఎన్ డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు

బంగాల్ లో నూతన ప్రభుత్వం కొలువుదీరింది. బంగాల్ 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి శనివారం బాధ్యతలు చేపట్టారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్? ఆర్?ఎన్? రవి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. 1971తర్వాత కలకత్తాయేతర జిల్లా నుంచి సీఎం పదవి చేపట్టిన మొదటి వ్యక్తిగా సువేందు అధికారి నిలిచారు. ఒకప్పుడు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి సన్నిహితుడిగా ఉన్న సువేందు అధికారి, ఇప్పుడు ఆమెనే ఓడించి - మిగతా 2 లో

## 'ఎక్స్' బయోలో కీలక మార్పు

మమత రాజకీయ సందేశం!




- ❖తన 'ఎక్స్' ఖాతా బయోను మార్చిన మమతా బెనర్జీ
- ❖మూడుసార్లు ముఖ్యమంత్రినని బయోలో స్పష్టంగా ప్రస్తావన
- ❖15, 16, 17వ విధానసభలకు సీఎంగా ఉన్నట్లు పేర్కొన్న దీదీ
- ❖రాజీనామా ప్రచారానికి బయో మార్పుతో సమాధానమిచ్చినట్లు విశ్లేషణ

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' బయోను మార్చడం రాజకీయ వర్గాల్లో - మిగతా 2 లో

## గుంటనక్క కమీషన్లు మింగేసింది

బీఆర్ఎస్‌పై కవిత తీవ్ర ఆరోపణలు



- ➢ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ కమీషన్లు దండుకుందన్న కవిత
- ➢రూ.33 వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేదని ఆరోపణ
- ➢రేవంత్ ప్రభుత్వం కూడా బిల్లులు చెల్లించి కమీషన్లు తీసుకుందన్న టీఆర్ఎస్ చీఫ్
- ➢దసరాలోపు పనులు మొదలుపెట్టకపోతే పాదయాత్ర చేస్తానని హెచ్చరిక
- ➢అధికారంలోకి వస్తే 10 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని హామీ

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని, కమీషన్ల - మిగతా 2 లో

# హైదరాబాద్‌ను ట్రాఫిక్ ఫ్రీ నగరంగా చేస్తాం

సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన గృహ నిర్మాణం
- పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు
- ఈ క్రమంలో హైదరాబాద్ ఆధునీకరణ, సమీప భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు
- వాటిని అధిగమించడం మొదలైన అంశాలపై ఏవిధంగా ముందుకు వెళ్లాలో అన్నదానిపై అధికారులతో మాట్లాడారు.




సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తనదైన మార్కు చూపిస్తున్నారు. ఒకవైపు అపోసిషన్ పార్టీలు చేస్తున్న ఆరోపణలకు చెక్ చెప్తునే మరోవైపు డెవలప్ మెంట్ లో ఎక్కడ కూడా రాజీపడకుండా ముందుకు

## తెలంగాణకు ప్రధాని మోదీ బంపర్ గిఫ్ట్

ఒకే రోజు రూ 9,400 కోట్ల ప్రాజెక్టులు!



- ❖గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ గారు 1981లో స్థాపించిన "ది ఆర్ట్ ఆఫ్ లివింగ్"
- ❖అలాగే కాజీపేట రైల్ అండర్ రైల్ బైపాస్ కూడా ప్రారంభమవుతుంది
- ❖ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరాన్ని ఆయన ప్రారంభిస్తారు

అభివృద్ధి అనేది ఒక ప్రవాహం. అది నిరంతరం కొనసాగుతూనే ఉండాలి. మిగతా 2 లో

## రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ

- ❖రష్యా, ఉక్రెయిన్ మధ్య మూడు రోజుల కాల్పుల విరమణ
- ❖అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారిక ప్రకటన
- ❖ఒప్పందంలో భాగంగా వెయ్యి మంది ఖైదీల మార్పిడి
- ❖యుద్ధం ముగింపునకు ఇది ఆరంభం కావొచ్చన్న ట్రంప్



రష్యా, ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాల మధ్య మూడు రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందం యుద్ధాన్ని ముగించే దిశగా ఒక - మిగతా 2 లో

## పాక్‌కు సాయం చేశామని తొలిసారి ఒప్పుకున్న చైనా

- ★గతేడాది భారత్‌తో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్‌కు సాయం చేశామన్న చైనా
- ★ఆపరేషన్ సింధూర్ సమయంలో పాక్ ఎయిర్‌బేస్‌లో తమ ఇంజనీర్లు ఉన్నట్లు వెల్లడి
- ★ఫైటర్ జెట్లకు చైనా సాంకేతిక సాయం అందించినట్లు స్పష్టత
- ★ఆపరేషన్ సింధూర్ మొదటి వార్షికోత్సవం నాడు చైనా ప్రభుత్వ మీడియాలో కథనాలు




గతేడాది మే నెలలో భారత్‌తో జరిగిన 'ఆపరేషన్ సింధూర్' సైనిక ఘర్షణ సమయంలో తాము పాకిస్థాన్‌కు ప్రత్యక్షంగా సాయం అందించామని చైనా తొలిసారి బహిరంగంగా అంగీకరించింది. పాకిస్థాన్ వైమానిక దళానికి (PAF) చెందిన చైనా ఫైటర్ జెట్ల పనితీరును పర్యవేక్షించేందుకు తమ - మిగతా 2 లో

# సీఎం సువేందు అధికారికి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి – బాధ్యతలు స్వీకరించిన సువేందు అధికారికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయాన్ని భారత ప్రజల విజయంగా పవన్ అభివర్ణించారు. ముఖ్యంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మించిన బెంగాల్ గడ్డపై, ఆయన ఆశయాలకు అనుగుణంగా బీజేపీ అధికారం చేపట్టడం ఒక గొప్ప నివాళి అని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాల పోరాటం తర్వాత లభించిన ఈ ఫలితం కార్యకర్తల కృషికి దక్కిన గౌరవమని కొనియాడారు. సరిహద్దు రాష్ట్రమైన బెంగాల్‌లో అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లు జాతీయ భద్రతకు ముప్పుగా మారాయని... సువేందు అధికారి నాయకత్వంలోని కొత్త ప్రభుత్వం ఈ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని ఆయన ఆశించారు. హింస, అరాచకాలకు తావులేకుండా పారదర్శకమైన పాలన సాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది అని చెబుతూ.. అమిత్ షా, నితిన్ నబిన్, సమిక్ భట్టాచార్యలకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# ఏపీ ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు

మొదటిపేజీ తరువాయి – ఫైళ్ల క్లియరెన్స్ వేగమే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్'లో అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో మంత్రులు, కార్యదర్శులు, అధికారులకు ఆయన ఈ మేరకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ పనితీరును మెరుగుపరిచే చర్యల్లో భాగంగా ఈ-ఫైల్స్ పరిష్కార వేగం ఆధారంగా మంత్రులకు ర్యాంకులు ఇచ్చినట్లు తెలుస్తోంది. 2026 మార్చి 11 నుంచి మే 5 మధ్య కాలంలో ఫైళ్ల పరిష్కారానికి తీసుకున్న సమయాన్ని ప్రామాణికంగా తీసుకుని ఈ వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రథమ స్థానంలో నిలిచారు. ఆయన సగటున కేవలం 2.49 గంటల్లోనే ఫైళ్లను పరిష్కరించడం విశేషం. ఆయన తర్వాత మంత్రి రామానాయుడు 7.37 గంటలతో రెండో స్థానంలో, టీజీ భరత్ 10.54 గంటలతో మూడో స్థానంలో ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సాయిప్రసాద్ పెద్ద సంఖ్యలో ఫైళ్లు వచ్చినా, సగటున 10 గంటల వ్యవధిలోనే పరిష్కరించడం పట్ల సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కొందరు మంత్రులు ఫైళ్ల పరిష్కారంలో వెనుకబడినట్లు ఈ నివేదిక వెల్లడించింది. బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఫైళ్లను క్లియర్ చేయడానికి సగటున 13 రోజుల సమయం తీసుకుంటూ జాబితాలో చివరి స్థానంలో నిలిచారు. ఆమె కంటే ముందు మంత్రి పయ్యావుల కేశవ్ 9 రోజుల 14 గంటలతో, మంత్రి కొల్లు రవీంద్ర 6 రోజుల 7 గంటలతో చివరి మూడు స్థానాల్లో ఉన్నారు. అయితే, ఈ ర్యాంకుల ప్రకటనపై ప్రతిపక్షాలు అనవసర రాజకీయం చేస్తున్నాయని భావించిన ముఖ్యమంత్రి, భవిష్యత్తులో మంత్రుల పనితీరుకు సంబంధించిన ర్యాంకులను బహిరంగంగా వెల్లడించవద్దని అధికారులకు సూచించినట్లు సమాచారం. పనితీరు మెరుగుపరుచుకోవడంపై అంతర్గతంగా దృష్టి సారించాలని, బహిరంగ విమర్శలకు ఆస్కారం ఇవ్వకూడదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

# గుంటనక్క కమీషన్లు మింగేసింది

మొదటిపేజీ తరువాయి – కోసం ప్రాజెక్టును బలిపెట్టాయని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడ్-చౌదరిగూడలో శుక్రవారం నిర్వహించిన 'పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ'లో ఆమె మాట్లాడారు. ఆంధ్రోళ్లను తిట్టి ఓట్లు దండుకున్న బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడిందని విమర్శించారు. "ప్రాజెక్టు కోసం రూ.33 వేల కోట్లు ఖర్చు చేసినా కనీసం 33 ఎకరాలకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం నీరు అందించలేకపోయింది. ఓ గుంటనక్క కమీషన్ల కోసం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ప్రాజెక్టు డిజైన్ మార్చింది. జూరాల నుంచి శ్రీశైలానికి సోర్స్ పాయింట్ మార్చడం క్షమించరాని నేరం" అని కవిత మండిపడ్డారు. ఈ మార్పు వల్లనే ఆంధ్రప్రదేశ్‌తో వివాదాలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపైనా కవిత విమర్శలు గుప్పించారు. 'నల్లమల పులి బిడ్డ'నని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు పనుల్లో తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఎద్దేవా చేశారు. కానీ, ప్రాజెక్టు పేరుతో రూ.6 వేల కోట్ల బిల్లులు చెల్లించి కమీషన్లు తీసుకున్నారని, ఇందులో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కూడా వాటా ఉందని సంచలన ఆరోపణలు చేశారు. దసరాలోపు పనులు ప్రారంభించకపోతే పాదయాత్ర చేసి కాంగ్రెస్‌ను ఎండగడతామని హెచ్చరించారు. తాము అధికారంలోకి వస్తే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కింద 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని కవిత హామీ ఇచ్చారు. నీటి పారుదలపై వాటర్ కమిషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించేలా ప్రధాని మోదీపై ఒత్తిడి తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు.

# 'ఎక్స్' బయోలో కీలక మార్పు

మొదటిపేజీ తరువాయి – ఆసక్తి రేపుతోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలో ఓటమి తర్వాత ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు వచ్చిన ప్రచారాన్ని ఖండించిన కొద్ది రోజులకే ఈ మార్పు జరగడం గమనార్హం. గతంలో మమత బయోలో "తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక చైర్‌పర్సన్. గౌరవనీయ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి" అని ఉండేది. అయితే, ఇప్పుడు దానిని అప్‌డేట్ చేశారు. కొత్త బయోలో "తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక చైర్‌పర్సన్. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)" అని స్పష్టంగా పేర్కొన్నారు. వరుసగా మూడుసార్లు తాను ముఖ్యమంత్రిగా ఎన్నికైన విషయాన్ని (15, 16, 17వ విధానసభలకు) నొక్కి చెప్పడం ద్వారా, తాను పదవిలో కొనసాగుతున్నానని, తప్పుకునే ప్రసక్తే లేదని ఆమె పరోక్షంగా బలమైన సందేశం పంపినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజీనామా వదంతులకు అడ్డుకట్ట వేసి, తన అధికారాన్ని పునరుద్ఘాటించే వ్యూహంలో భాగంగానే ఈ బయో మార్పు జరిగిందని చర్చించుకుంటున్నారు.

# రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ

మొదటిపేజీ తరువాయి – ముఖ్యమైన ముందడుగు కావొచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్రంప్ ఒక ప్రకటన విడుదల చేశారు. "రష్యా, ఉక్రెయిన్ మధ్య మే 9, 10, 11 తేదీలలో మూడు రోజుల కాల్పుల విరమణ ఉంటుందని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. రష్యా విక్టరీ డే వేడుకలకు అనుగుణంగా ఈ ఒప్పందం కుదిరిందని, రెండో ప్రపంచ యుద్ధంలో ఉక్రెయిన్ పాత్ర కూడా కీలకమని ట్రంప్ గుర్తుచేశారు. ఈ ఒప్పందంలో భాగంగా అన్ని రకాల సైనిక కార్యకలాపాలు నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఈ కాల్పుల విరమణ కోసం తానే స్వయంగా అభ్యర్థించానని ట్రంప్ వెల్లడించారు. ఇందుకు అంగీకరించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒప్పందంలో భాగంగా ఇరు దేశాలు చెరొక వెయ్యి మంది ఖైదీలను మార్చుకోవడానికి అంగీకరించాయని కూడా ట్రంప్ వివరించారు. "గత రెండేళ్లుగా తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చిన ఈ భీకర యుద్ధం ముగింపునకు ఇది ఆరంభం కావాలని ఆశిస్తున్నాను. ఈ మహా సంఘర్షణను ముగించేందుకు చర్చలు కొనసాగుతున్నాయి. మేము ప్రతిరోజూ లక్ష్యానికి దగ్గరవుతున్నాము" అని ట్రంప్ పేర్కొన్నారు. గతంలో పలు కాల్పుల విరమణ ఒప్పందాలు విఫలమైన నేపథ్యంలో, ఈ తాత్కాలిక ఒప్పందానికి ప్రాధాన్యం ఏర్పడింది.

## పాక్‌కు సాయం చేశామని తొలిసారి ఒప్పుకున్న చైనా




మొదటిపేజీ తరువాయి – ఇంజనీర్లు పాక్‌లోని ఎయిర్‌బేస్‌లో ఉన్నారని వెల్లడించింది. ఆపరేషన్ సింధూర్ జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా చైనా ప్రభుత్వ మీడియా సంస్థ సీసీటీవీలో ప్రసారమైన కథనాలతో ఈ సంచలన నిజం బయటపడింది. దీనిపై హాంకాంగ్‌కు చెందిన సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ కథనాన్ని ప్రచురించింది. 2025 ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడికి ప్రతీకారంగా, 2025 మే 7న భారత్ 'ఆపరేషన్ సింధూర్' ప్రారంభించింది. ఈ నాలుగు రోజుల ఘర్షణ సమయంలో, చైనాకు చెందిన ఏవియేషన్ ఇండస్ట్రీ కార్పొరేషన్ (ూఎ×జ) ఇంజనీర్లు జాంగ్ హెంగ్, జు డా పాక్‌లోని ఎయిర్‌బేస్‌లో ఉండి అక్కడి వైమానిక దళానికి సాంకేతిక సహకారం అందించారు. "ఎయిర్ బేస్‌లో యుద్ధ విమానాల గర్జనలు, హెచ్చరిక సైరన్ల మోత మధ్య, 50 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో పనిచేశాం" అని ఇంజనీర్ జాంగ్ హెంగ్ సీసీటీవీ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఈ ఘర్షణ సమయంలో పాక్‌కు చైనా శాటిలైట్ ఇంటెలిజెన్స్ కూడా అందించిందని భారత సైన్యం గతంలోనే ఆరోపించింది. ఇప్పుడు చైనా ప్రభుత్వ మీడియానే స్వయంగా ఈ విషయాన్ని అంగీకరించడం, భారత్-చైనా-పాకిస్థాన్ సంబంధాలలో కీలక పరిణామంగా మారింది. ఆపరేషన్ సింధూర్‌లో 100 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చడంతో పాటు, 13 పాకిస్థానీ విమానాలను ధ్వంసం చేశామని భారత సైన్యం ప్రకటించిన విషయం తెలిసిందే.

# బీజేపీ తొలి సీఎంగా ప్రమాణం

మొదటిపేజీ తరువాయి – సీఎం పగ్గాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలోనే బీజేపీ శాసనసభ్యులు దిలీప్ ఘోశ్, అగ్నిమిత్రా పాల్, అశోక్ కీర్తనియా, నితీశ్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడూ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్ నాయుడు సహా పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో పాటు పలు ఎన్?డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారానికి ముందు ఓ వాహనంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు సువేందు అధికారి వేదిక వద్దకు వచ్చారు. ఈ క్రమంలో అక్కడకు వచ్చిన ఎన్డీఏ మద్దతుదారులకు అభివాదం చేస్తూ ఇద్దరూ ముందుకు సాగారు. అక్కడున్న వారంతా ప్రధాని మోదీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. వేదిక వద్ద రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి మోదీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముందు పలువురు కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. సంప్రదాయ దుస్తుల్లో కళాకారులు నృత్యప్రదర్శన చేశారు. మరికొందరు సంగీత వాయిద్యాలతో అలరించారు.

**సీనియర్ నేత కాళ్లు మొక్కిన ప్రధాని**

ఈ కార్యక్రమంలో ఆసక్తికర సన్నివేశం ఒకటి జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ వేదికపై ఓ వృద్ధుడి కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్న సంఘటన వేడుకలో ప్రత్యేకంగా నిలిచింది. బంగాల్?లో తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుండటంతో ఆ రాష్ట్ర బీజేపీ సీనియర్ నేతల్లో ఒకరైన 98 ఏళ్ల మఖన్‌లాల్ సర్కార్‌ను ఈ కార్యక్రమానికి కమలదళం ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఆయనను గౌరవించి సత్కరించింది. ఈ సందర్భంగా వేదికపై ప్రధాని మోదీ ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం మఖన్‌లాల్ పాదాలకు నమస్కరించి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు ప్రధాని. 1952లో కశ్మీర్‌లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీతో పాటు ఉద్యమంలో పాల్గొన్న మఖన్‌లాల్ అక్కడ భారత జెండా ఎగురవేసిన ఘటనలో జైలుకెళ్లారు. స్వతంత్ర భారతంలో జరిగిన జాతీయోద్యమం సమయంలో కీలకంగా వ్యవహరించారు.

**'సోనార్ బంగ్లా యుగం ప్రారంభం'**

బంగాల్?లో సోనార్ బంగ్లా యుగానికి అధికారికంగా శ్రీకారం చుట్టామని సువేందు అధికారి పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారానికి ముందు సవేందుకు అధికారి ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'బంగాల్?కు ఇది చారిత్రాత్మక ఉదయం. విజనరీ నాయకుడు ప్రధాని మోదీ మోదీని సిటీ ఆఫ్ జాయ్‌కు స్వాగతించడం గర్వకారణం. స్వాతంత్ర్యం తర్వాత బంగాల్?లో తొలి బీజేపీ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేస్తుండటం ద్వారా మన స్థాపకుల కలలను సాకారం చేస్తున్నాం. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగిన దుర్వినియోగ పాలనకు నేటితో ముగింపు పలుకుతున్నాం. ఇక నుంచి అభివృద్ధి, శాంతి, సుసంపన్నత లక్ష్యంగా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పనిచేస్తుంది. ఇది సోనార్ బంగ్లా యుగానికి అధికారిక ఆరంభం' అని సువేందు అధికారి ఎక్స్?లో రాసుకొచ్చారు. 2026 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుంది. గత 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్? పాలనను అంతం చేసింది. ఇక టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. సువేందు అధికారి నందిగ్రామ్, భవానీపూర్ నియోజకవర్గాల నుంచి పోటీ చేశారు. భవానీపూర్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై 15 వేలకుపైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది.

# హైదరాబాద్‌ను ట్రాఫిక్ ఫ్రీ నగరంగా చేస్తాం

మొదటిపేజీ తరువాయి – వెళ్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ ను మరింతగా డెవలప్ మెంట్ చేసే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ డెవలప్ మెంట్ పై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. దీనిలో భాగ్య నగరం ఆధునీకరణ, సమీప భవిష్యత్తులో ఎదురయ్యే సవాళు ్లు, వాటిని అధిగమించాలన్న దానిపై రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ **(CURE)** మొత్తంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందన్నారు. పెరుగుతున్న నగరీకరణ వల్ల సమీప భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని చెబుతూనే, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. అంతే కాకుండా.. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా అండర్‌పాస్‌లు, ఉపరితల రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్‌ల వంటి మూడు విధానాల్లో ట్రాఫిక్‌కు సులభతరమైన రవాణా మార్గాలను కల్పించే విధానాన్ని ఎంచుకున్నట్లు చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే చేపడితే సరిపోదన్నారు. బహుళ విధానాల్లో రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తెలంగాణను జఖ=జు, ూఖ=జు, =ూ=జు విభాగాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (జఖ=జు) ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా గుర్తించాం. ఓఆర్ఆర్ బయట నుంచి రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న పెరి అర్బన్ రీజియన్ ఎకానమి **(PURE)** ప్రాంతాన్ని ప్రధానంగా మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించినట్లు చెప్పారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ **(RARE)** గా వ్యవసాయం, దానిక అనుబంధ రంగాలను అభివృద్ధి చేయాలని ప్రణాళికలను సిద్ధం చేశామని చెప్పారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047 మాస్టర్ ప్లాన్‌ను ఇప్పటికే ఆవిష్కరించుకున్నట్లు చెప్పారు. లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కాలుష్య కోరల నుంచి హైదరాబాద్‌ను కాపాడటానికి మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు నగర సంస్కృతికి అనుసంధానించబోతున్నట్లు సీఎం రేవంత్ పేర్కొన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను ప్రవేశ పెడుతున్నామని, కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు. హైదరాబాద్ నగర తాగునీటి సరఫరా, పట్టణాభివృద్ధి, మూసీ పునరుజ్జీవం తదితర అంశాలపై ప్రభుత్వ ప్రణాళిక పరంగా ముందుకు వెళు ్తందన్నారు. నగర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వం స్టాండింగ్ కమిటీకి విజ్ఞప్తి చేసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయమని స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్‌తో పాటు ఇతర సభ్యులు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర జీవన స్థితిగతులను మెరుగుపరిచే మూసీ పునరుజ్జీవ తరహా ప్రాజెక్టు దేశంలోనే మొదటిదని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టును చేపట్టడంపై ఈ సందర్భంగా కమిటీ ముఖ్యమంత్రి గారిని అభినందించిందన్నారు. దీంతో పాటు రాష్ట్రంలో మహిళాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కమిటీ ప్రశంసించింది. తెలంగాణ రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగడానికి అనుగుణంగా సమగ్ర ప్రణాళికలతో రూపొందించిన తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను స్టాండింగ్ కమిటీ సభ్యులకు అందజేశారన్నారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారితో పాటు ఇతర సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తమిళనాడులో ముగిసిన ఉత్కంఠ

నుంచి తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటు విషయంలో హైడ్రామా నెలకొంది. ఈ క్రమంలో మొత్తం 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 118 సీట్లు అవసరం. ఏప్రిల్ 23న జరిగిన ఎన్నికల్లో టీవీకే 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, సొంతంగా మెజారిటీ రాకపోవడంతో కాంగ్రెస్ 5స్థానాలు, కమ్యునిస్ట్ పార్టీలు తమ మద్దతు ప్రకటించాయి. ఈ క్రమంలో సంఖ్యాబలం 116 కు చేరింది. తాజాగా వీసీకే తన ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతు కూడా ప్రకటించింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు సంఖ్యాబలం సమకూరినట్లైంది. దీంతో నాలుగు రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెర పడింది. మరోవైపు గత కొన్నేళ్లుగా అరవ రాజకీయాలను శాసిస్తున్న ద్రవిడ పార్టీలైన డీఎంకే (59), అన్నాడీఎంకే (47)లను టీవీకే పార్టీ స్థాపించి తొలిసారి ఎన్నికల్లోనే వెనక్కి నెట్టి తన సత్తా చాటింది. ఈ పరిణామంతో టీవీకే విజయ్ గవర్నర్ ఆర్.వి. అర్లేకర్ త్వరలోనే విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

**ఆత్మహత్యాయత్నం చేసిన టీవీకే కార్యకర్త..**

అంతకు ముందు టీవీకే పార్టీ ప్రభుత్వ ఏర్పాటును అడ్డుకుంటున్నారని టీవీకే పార్టీ కార్కకర్త తీవ్ర మనస్తాపంకు గురయ్యాడు. తిరునెల్వేలి జిల్లాలోని సెట్టికుళంకు చెందిన టీవీకే పార్టీ కార్యకర్త ఇసక్కియప్పన్ ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డాడు. వెంటనే చుట్టుపక్కల వారు మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి తరలించారు. అతను పుతుమనై గ్రామ టీవీకే కార్యదర్శిగా పనిచేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

# తెలంగాణకు ప్రధాని మోదీ బంపర్ గిఫ్ట్

మొదటిపేజీ తరువాయి – దేశంలో ప్రతి ప్రాంతం, ప్రతి పౌరుడు ఆ ప్రవాహ ఫలాలను అందుకోవాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పదేపదే చెబుతుంటారు. ఈ మాటకు కట్టుబడి, దేశ మౌలిక సదుపాయాల కల్పనలో దక్షిణాది రాష్ట్రాల పాత్రను అత్యంత కీలకంగా భావిస్తూ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో రేపు (మే 10, 2026) ఒక చారిత్రాత్మక పర్యటనకు ఆయన శ్రీకారం చుట్టనున్నారు. ఒకే రోజు రెండు రాష్ట్రాలలో ఆధ్యాత్మిక, సామాజిక , అత్యంత భారీ ఆర్థిక వృద్ధికి తోడ్పడే సుమారు రూ 9,400 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ పర్యటన దేశాన్ని మరింత వేగంగా, సమగ్రంగా ముందుకు నడిపించాలనే ప్రధానమంత్రి విజన్‌కు స్పష్టమైన నిదర్శనంగా నిలవనుంది. బెంగళూరు పర్యటనలో ప్రధానమంత్రి ఆధ్యాత్మికత , సేవా కార్యక్రమాల ప్రాధాన్యతను చాటిచెప్పనున్నారు. గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ గారు 1981లో స్థాపించిన "ది ఆర్ట్ ఆఫ్ లివింగ్" 45 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ఉత్సవాలలో ఆయన పాల్గొంటారు. అలాగే గురుదేవ్ 70వ జన్మదిన వేడుకలలో కూడా భాగస్వామ్యం కానున్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరాన్ని ఆయన ప్రారంభిస్తారు. మానసిక ప్రశాంతతకు, సంపూర్ణ ఆరోగ్యానికి ఈ మందిరం ఒక కేంద్రంగా నిలవనుంది. దీనితో పాటు, దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, ప్రకృతి సంరక్షణ, సామాజిక మార్పులపై దృష్టి పెట్టే ఏడాది పాటు కొనసాగే సేవా కార్యక్రమాలను కూడా ఆయన రేపు ప్రారంభించనున్నారు. ఆ తర్వాత హైదరాబాద్ చేరుకోనున్న ప్రధానమంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో మైలురాయిగా నిలిచిపోయే రూ. 9,400 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుడతారు. ఈ ప్రాజెక్టులన్నీ రాష్ట్రంలో రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం, లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచడం, భద్రతను మెరుగుపరచడం మరియు ప్రయాణికులకు మెరుగైన అనుభవాన్ని అందించడం లక్ష్యంగా రూపొందాయి. హైదరాబాద్-పనాజీ ఆర్థిక కారిడార్‌లో భాగంగా గూడెబెల్లూర్ నుండి మహబూబ్ నగర్ వరకు జాతీయ రహదారి-167ను నాలుగు వరుసలుగా విస్తరించే పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. సుమారు రూ 3,175 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు వల్ల ప్రయాణ సమయం దాదాపు గంటన్నర తగ్గుతుంది. ఇంధన వినియోగం, వాహన నిర్వహణ ఖర్చులు కూడా తగ్గుతాయి. ఈ రహదారి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య అనుసంధానాన్ని పెంచి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడనుంది. హైదరాబాద్‌లోనే జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతానికి కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేస్తున్న ఈ ప్రాజెక్టు మొత్తం రూ 2,350 కోట్ల అంచనా వ్యయంతో 3,245 ఎకరాలలో విస్తరించి ఉంటుంది. జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్, యంత్రాలు, లోహాలు, ఎలక్ట్రికల్ పరికరాల పరిశ్రమలకు నిలయంగా మారనుంది. ఈ ప్రాజెక్టు దాదాపు రూ 10,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, భారీగా ఉపాధి అవకాశాలను సృష్టించగలదని అంచనా. అలాగే వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ (ూవీ వీ×ు=ూ పార్క్) ను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఇది దేశంలోనే మొట్టమొదటి పూర్తి స్థాయి పనిచేసే ూవీ వీ×ు=ూ పార్క్. రూ 1,700 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన ఈ పార్క్, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో టెక్స్‌టైల్ రంగానికి ఊతం ఇవ్వనుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ 'జీరో లిక్విడ్ డిస్చార్జ్' టెక్నాలజీతో కూడిన వ్యర్థాల శుద్ధి ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేశారు. రవాణా పరంగా మల్టీమోడల్ కనెక్టివిటీని కలిగి ఉండటం వల్ల అంతర్జాతీయ వాణిజ్యానికి ఇది అనుకూలంగా ఉంది. రవాణా, వైద్య, ఇంధన రంగాలకు చెందిన ఇతర కీలక ప్రాజెక్టులను కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేయనున్నారు. రూ 1,535 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. ఇందులో కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులోని 118 కిలోమీటర్ల మేర వివిధ విభాగాలు ఉన్నాయి. అలాగే కాజీపేట రైల్ అండర్ రైల్ బైపాస్ కూడా ప్రారంభమవుతుంది. హైదరాబాద్‌లో పెట్రోలియం ఉత్పత్తుల నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ఇండియన్ ఆయిల్ సంస్థ రూ 600 కోట్లతో నిర్మించిన మల్కాపూర్ టెర్మినల్ ప్రాజెక్టును కూడా ఆయన జాతికి అంకితం చేస్తారు. చివరగా, హైదరాబాద్‌లోని సింధు హాస్పిటల్‌ను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. ఇది అత్యాధునిక సౌకర్యాలతో కూడిన క్యాన్సర్ చికిత్సా కేంద్రం. 1,500 పడకలు, 29 ఆపరేషన్ థియేటర్లు, 150 కంటే ఎక్కువ వైద్యుల సంప్రదింపుల గదులు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ 'వికసిత్ తెలంగాణ కోసం వికసిత్ భారత్' అన్న ప్రధానమంత్రి దార్శనికతకు ప్రతీకలుగా నిలవనున్నాయి.

# పవన్ కల్యాణ్ సీఎం స్థాయి నేత



మొదటిపేజీ తరువాయి – ఆయన రాజకీయ ప్రయాణం, సిద్ధాంతాలపై ఆసక్తికర విశ్లేషణ చేశారు. ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉండవల్లి మాట్లాడుతూ.. పవన్‌ను తాను ఇప్పటివరకు ఒకసారి మాత్రమే కలిశానని, పునర్విభజన అంశంపై మాట్లాడదామనుకున్నా ఆయన ఆసక్తి చూపలేదని తెలిపారు.

**బీజేపీతో పవన్ చేరడం రాజకీయ అవసరమే**

పవన్ కల్యాణ్ రాజకీయ వైఖరిని ఉండవల్లి విశ్లేషించారు. "చిన్నప్పుడు నక్సలైట్లలో చేరదామనుకున్నా" అని పవన్ చెప్పిన మాటలను గుర్తుచేస్తూ, 2019 ఎన్నికల్లో ఆయన కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేశారని ప్రస్తావించారు. ఆ తర్వాత బీజేపీతో చేరడం కేవలం రాజకీయ అవసరాల కోసమేనని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ఎదురైన అవమానాలను భరించలేకే పవన్ ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చన్నారు. జగన్‌ను ఎలాగైనా గద్దె దించాలనే బలమైన ఆకాంక్షతోనే, చంద్రబాబు రాజమండ్రి జైల్లో ఉన్నప్పుడు వెళ్లి మద్దతు ప్రకటించారని, ఇది తనను తాను కాపాడుకోవడానికేనని తాను భావిస్తున్నట్లు ఉండవల్లి పేర్కొన్నారు.

**పవన్‌కు సనాతనం ఎక్కలేదు.. కమ్యూనిజమే ఇష్టం**

ఇటీవల పవన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలపైనా ఉండవల్లి స్పందించారు. "పవన్ కల్యాణ్‌కు సనాతనం ఎక్కిపోయిందని నేను అనుకోను. ఆయన కమ్యూనిస్ట్ సిద్ధాంతాలను ఎక్కువగా చదివారు. ఏ విషయాన్నైనా గట్టిగా చెబుతారు. ఆయన్ను కలిసినప్పుడు సనాతన ధర్మం గురించి తప్పక అడుగుతాను" అని అన్నారు. పవన్ కల్యాణ్ ఒక ముఖ్యమంత్రి స్థాయి నాయకుడని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని ఉండవల్లి అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉంటే... తిరుమల లడ్డూలో కల్తీ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు 'గొడ్డు మాంసం' వంటి పదాలు వాడటం ప్రజల్లోకి సరైన సంకేతాలు పంపదని, ఇలాంటి విషయాల్లో చట్టం తన పని తాను చేసుకుపోవాలని సూచించారు.

అఖండ భూమి

ఆదివారం 10-05-2026

# రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన అనిమిరెడ్డి యశ్వంత్

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామానికి చెందిన అనిమిరెడ్డి యశ్వంత్ నాతవరం పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ గత ఎనిమిది నెలలుగా నాతవరం ఎస్సై. వై. తారకేశ్వరరావు చొరవతో గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పిస్తూ పిల్లల్లో గల ప్రతిభను తెలియజేసే విధంగా నైపుణ్యం పొందిన డ్రిల్ మాస్టర్ల చే శిక్షణ ఇప్పించి జిల్లా రాష్ట్రస్థాయిలో జరుగు బేస్ బాల్ పోటీలకు పంపించడం జరిగింది . అదేవిధంగా ఈ నెల 5 6 7 తేదీలలో కర్నూలు జిల్లా పెనుగొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో పోటీలలో అనకాపల్లి జిల్లా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సెమీ ఫైనల్స్ వరకు చేరుకొని రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానం కైవసం చేసుకోవడం గర్వకారణం ఈ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన అనకాపల్లి జిల్లా బేస్ బాల్ జట్టు సభ్యులైన నర్సీపట్నం శ్రీవిద్యాంజలి స్కూల్ విద్యార్థి దుర్గాప్రసాద్ మరియు మాకవరపాలెం హైస్కూల్ విద్యార్థి ఎస్. తులసి రాజు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అదే విధంగా నాతవరం విద్యార్థి అనిమిరెడ్డి యశ్వంత్ తండ్రి వరహాల బాబు అనకాపల్లి జిల్లా జట్టులో సభ్యునిగా పాల్గొని తన ప్రతిభను చాటడం నాతవరం మండలానికి గ్రామానికి గర్వకారణం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర జాతీయ స్థాయిలకు ఎదుగుతున్న తీరు ఎంతో ప్రోత్సాకారం యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రతి విద్యార్థిని కి అభినందనలు నాతవరం మండల నాయకులు నాతవరం గ్రామ నాయకులు కుటుంబ సభ్యులు తెలియజేశారు.



# గెలుపులో కీలకపాత్ర పోషించినందుకే అభివృద్ధి, సంక్షేమ కానుకలు : ప్రత్తిపాటి

ఏపీ ప్రజలు గుజరాత్ ను ఆదర్శంగా తీసుకోవాలి.

నాదెండ్ల మండల కేంద్రంలోని శ్రీ గోవర్ధన స్వామి చెరువు ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి.

వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, సోలార్ లైటింగ్ ఏర్పాటుకు ఎమ్మెల్యే శ్రీకారం.







**చిలకలూరిపేట మే 09 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం గెలుపులో కీలక పాత్ర పోషిస్తున్న నాదెండ్ల గ్రామానికి ఎంత అభివృద్ధి, సంక్షేమం బహుమతిగా ఇచ్చినా ప్రజల రుణం తీరదని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. శనివారం ఆయన నాదెండ్ల మండల కేంద్రంలో రూ.50 లక్షలతో చేపట్టిన శ్రీ గోవర్ధన స్వామి చెరువు ఆధునికీకరణ పనులకు గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్తిపాటి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. స్థానిక చెరువును బాగుచేయడంతో నీటి సంరక్షణతో పాటు.. వృద్ధులు చిన్నారులకు ఉపయోగపడేలా వాకింగ్ ట్రాక్, పిల్లల పార్క్ ల అందుబాటులోకి వస్తాయన్నారు.

**గ్రామ నాయకత్వం సమన్వయం.. తో పనిచేస్తే కూటమికి ఎదురుండదు**

నాదెండ్ల టీడీపీ కంచుకోటని, ప్రజలకు ఎంత మంచి చేస్తే అంతగా ఆదరిస్తారని చెప్పడానికి ప్రత్యక్ష నిదర్శమని ప్రత్తిపాటి చెప్పారు. 2014-19లో 4వేల కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి చేసినా ప్రజలు టీడీపీని కాదని, వైసీపీని గెలిపించి తీవ్రంగా నష్టపోయారన్నారు. ఏపీ ప్రజలు కూడా గుజరాత్ ను ఆదర్శంగా తీసుకోవాలని, ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలంలో అధికారం ఉండబట్టే.. ఆ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రజలకోసం పనిచేసే నాయకత్వాన్ని కాదనుకుని ఎంత నష్టపోయామో, గత ఐదేళ్లలో చూశామన్నారు. గ్రామనాయకత్వం సమన్వయం... సహకారంతో ఏకతాటిపై నిలిస్తే.. కూటమి ప్రభుత్వానికి ఏ ఎన్నికలోనూ ఎదురే ఉండదన్నారు. ఈర్ష్యాద్వేషాలు, వ్యక్తిగత అభిప్రాయాలు, ఆలోచనలు పక్కనపెట్టి, ప్రజలు..రాష్ట్రం కోసం ఆలోచించడమే నిజమైన నాయకుడికి ఉండే గొప్ప లక్షణమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ రైతు అధ్యక్షులు సూర్యనారాయణ, టీడీపీ నాయకులు వేములపల్లి బసవయ్య, నెల్లూరి పూర్ణయ్య, శ్రీనివాస రెడ్డి, ఈదార సాంబయ్య, టారిష్, ఏ.పి.ఓ రామారావు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోతల్లేని విద్యుత్.. అపరిమిత సంక్షేమం అవధుల్లేని అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : ప్రత్తిపాటి

ఎన్డీయే ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్, లోకేశ్ లే బెస్ట్ టీమ్.

వారి సమర్థతకు ప్రధాని సహకారం ఉన్నందునే వేగవంతమైన అభివృద్ధి

జగన్ దురాశతో విద్యుత్ వ్యవస్థను నాశనం చేస్తే, చంద్రబాబు అనుభవంతో గాడిన పెట్టాడు.

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రజలకు ట్రూడౌన్ కానుక అందించారు.

నాణ్యమైన, మెరుగైన వైద్యసేవలు ప్రజలకు అందించేందుకే హెల్త్ క్లినిక్ లు.

సొలసలో రూ.5 కోట్లతో నిర్మించే సబ్ స్టేషన్, బోయపాలెంలో రూ45 లక్షలతో చేపట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్ కు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి.







**చిలకలూరిపేట మే 09 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు కోతల్లేని నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు.. అపరిమిత సంక్షేమం.. అవధుల్లేని అభివృద్ధితో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని, దేశాన్ని పాలిస్తున్న ఎన్డీయే ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లే తమ సమర్థతతో బెస్ట్ టీమ్ గా నిలిచారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. శనివారం ఆయన యడ్లపాడు మండలంలో పర్యటించారు. తొలుత సొలస గ్రామంలో రూ.5 కోట్లతో నిర్మించతలపెట్టిన సబ్ స్టేషన్ నిర్మాణానికి, స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి, అంనంతరం బోయపాలెంలో రూ.45 లక్షలతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. సొలసలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించిన తర్వాత మీడియావారితో మాట్లాడారు.

**విద్యుత్ అందించడంలో చంద్రబాబు దేశానికే మార్గదర్శి....**

అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నకూటమి ప్రభుత్వంలో నేడు ప్రజల సమక్షంలో ప్రధానమైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, జగన్ తన దురాశతో రాష్ట్ర విద్యుత్ రంగాన్ని భ్రష్టుపట్టిస్తే, చంద్రబాబు అనుభవంతో స్వల్పకాలంలోనే గాడిన పెట్టాడని ప్రత్తిపాటి తెలిపారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ ప్రజలపై భరించలేని విద్యుత్ ఛార్జీల భారం మోపితే.. ఇప్పటివరకు చంద్రబాబు ప్రజలపై రూపాయి భారం వేయకుండా విద్యుత్ వ్యవస్థను సంస్కరించాడన్నారు. విద్యుత్ సంస్కరణలు..వాటి అమల్లో చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచాడన్నారు. దేశంలోనే తొలిసారి ట్రూడౌన్ చేసిన ఘనత కూడా ఏపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రధాని మోదీ సహకారంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. అభివృద్ధి, సంక్షేమమే తమ ధ్యేయంగా పనిచేస్తున్న ఈ టీమ్ సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని ప్రజలు నమ్ముతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధిని ఆచరణ సాధ్యం చేయడంలో చంద్రబాబు ఎప్పుడూ ముందే ఉంటారన్నారు. యడ్లపాడు మండల 6, 7 గ్రామాల ప్రజలు లో వోల్టేజ్ సమస్య ఎదుర్కొంటున్నారని, దాన్ని పరిష్కరించడానికే కొత్త సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు.

**ఆరోగ్య అసమానతలు తగ్గించేందుకే విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణం...**

నాణ్యమైన మెరుగైన వైద్యసేవల్ని పేదల ముంగిటకు చేర్చాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్ లకు శ్రీకారం చుట్టిందని ప్రత్తిపాటి చెప్పారు. వ్యాధుల నిర్ధారణ, తక్షణ చికిత్సలు.. అవసరమైన మందుల అందించడం, ఆరోగ్యంపై అవగాహన పెంచడమే ఈ క్లినిక్ ల ఏర్పాటు వెనకున్న ప్రధానో ఉద్దేశమన్నారు. గ్రామీణుల్లో ఆరోగ్య అసమానతలను తగ్గించి, సమాజాన్ని, రాష్ట్రాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో విలేజ్ క్లినిక్ లు ప్రధాన భూమిక పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బోయపాలెంలో నిర్మించనున్న నూతన విలేజ్ క్లినిక్ కు నేడు శంకుస్థాపన చేశామని, అది పూర్తయితే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మేలైన ఉచిత వైద్యసేవలు లభిస్తాయని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కుర్రా రత్తయ్య, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, పోపురి వెంకయ్య, మాణిక్యాలరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కరెంట్ ఎస్.ఈ శ్రీనివాసరావు, ఈ.ఈ. టెక్నికల్ హరిబాబు, ఈ.ఈ. ఏడుకొండలు , ఏ.డి.ఈ అశోక్ కుమార్ , అధికారులు కూటమి నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## ఏజిపి ఈవూరి బ్రహ్మనందం కు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మే 09 (అఖండ భూమి న్యూస్):** పట్టణానికి చెందిన సీనియర్ అడ్వకేట్ ఈవూరి బ్రహ్మనందం ని చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్లీనరీ (ఏజిపి) గా నియమించటం జరిగింది. ఈ సందర్భంగా చిలకలూరిపేట టీడీపీ న్యాయవాదులు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు ఈవూరి బ్రహ్మనందం ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్ , మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని , పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కోడె హనుమంతరావు, టీడీపీ నాయకులు వహబ్, కొండ వీరయ్య, అడ్వకేట్ లు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు వానశెట్టి సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మజ్జిగ పంపిణీ



**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 09 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటలోని శ్రీలక్ష్మీ గణపతి స్వీట్ స్టాల్ వానశెట్టి శ్రీను తండ్రి కీర్తిశేషులు వానశెట్టి సత్యనారాయణ గారి 7వ వర్ధంతి సందర్భంగా శనివారం జగ్గంపేట ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎండ తీవ్రత 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్న నేపథ్యంలో, ప్రయాణికులు, వాహనదారులు, బాటసారుల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో తన తండ్రి జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వానశెట్టి శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో వానశెట్టి పెద్ద శ్రీను, పోలారపు లోవరాజు, కక్కల అప్పలరాజు, అప్పికొండ గణేష్, వానశెట్టి తాతాజీ, శ్రీ రావులమ్మ తల్లి చిన్న వర్తకుల తోపుడు బండ్ల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తనతండ్రి జ్ఞాపకార్థం చేపట్టిన ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

## ఎస్సై దేవకుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన లాయర్ నేనావత్. అశోక్ నాయక్



**యర్రగొండపాలెం మే 09 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపడుతున్న సబ్ ఇన్స్పెక్టర్ యమ్.దేవకుమార్ ను శనివారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మార్కాపురం జిల్లా మార్కాపురం కోర్టు అడ్వకేట్ నేనావత్ అశోక్ నాయక్

## మాధవ నగరంలో ఉపాధి శ్రామికులకు మజ్జిగ పంపిణీ

కూటమి నాయకులు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవనగరం గ్రామంలో జి రాంజీ వికసిత్ భారత్ ఉపాధి పనులను శనివారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇన్చార్జ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజన వీర సూర్య చంద్ర తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ పరిశీలించి ఉపాధి పనులు చేస్తున్న శ్రామికులకు మజ్జిగ ఓవరాస్ పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని పనులు చేయు ప్రాంతంలో టెంట్ ఏర్పాటు చేసుకోవాలని త్రాగునీరు సమకూర్చుకోవాలని వారు తెలిపారు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క శ్రామికులు 125 రోజులు సక్రమంగా పనిచేసే ప్రభుత్వము అమలు చేయు వేతన సవరణను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాధవ్ నగరం మాజీ ఎంపీటీసీ శివలంక మల్లేశ్వరరావు జనసేన పార్టీ నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ మాధవనగరం జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాడ కృష్ణ భారతీయ జనతా పార్టీ మాధవనగరం గ్రామ అధ్యక్షులు భారతి టిడిపి నాయకులు కసింకోట గోవింద్ బొడ్డు ప్రవీణ్ ఉల్లి రమణ ఫీల్డ్ అసిస్టెంట్ ఎంపీడీవో ఎస్ఎస్ శ్రీనివాస్ ఉపాధి హామీ సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూకాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వర్కంటి ఏర్పాటుచేసిన భక్తుడు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామం లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి గుడి ప్రాంగణంలో ప్రకృతి పరిమళించే జీవరాశుల కోసం ప్రకృతిలో పండిన వరికంకెను అమ్మవారి ఆలయ ప్రాంగణం ఎదురుగా గల పోతురాజు బాబు వద్ద నాతవరం గ్రామానికి చెందిన భక్తుడు గుడపర్తి ధనాజీ వరి కంకణం అద్భుతమైన రీతిలో తయారుచేసి అక్కడకే అమర్చారు దీనితో ఆలయ ప్రాంగణంలో అద్భుతమైన అందాలతో ఉన్న ఈ కంకెను చూడడానికి భక్తులు వచ్చి వీక్షిస్తూ ఉన్నారు అంతేకాకుండా ప్రకృతిలో గల పక్షులు వాటిని తిని అమ్మవారి ప్రాంగణంలో ప్రసాదం స్వీకరిస్తున్నట్లు కిలకిల శబ్దంతో చేస్తూ ఉండడంతో భక్తులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు ఈ యొక్క వరి కంకిని ఏర్పాటు చేసిన గుడపర్తి ధనాజీకి భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు

# మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే చెక్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 09 (అఖండ భూమి న్యూస్):** ఈ సంవత్సరం కామారెడ్డి జిల్లాలో 3,510 కేసుల్లో ?42.01 లక్షల జరిమానా -- 508 మందికి జైలు శిక్షలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యమే అని జిల్లా ఎస్పీ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మత్తులో మృత్యుపాశం మీ ఒక్క క్షణిక నిర్ణయం మీ కుటుంబాన్ని అనాథను చేయకూడదు తెలిపారు. జిల్లా ఎస్పి శ్రీ యం. రాజేష్ చంద్ర ఐపిఎస్ మాట్లాడుతూ. మద్యం మత్తులో స్టీరింగ్ పట్టినప్పుడు మీరు తిప్పేది కేవలం వాహనాన్ని మాత్రమే కాదని మీ కుటుంబ తలరాతను "ఏం కాదులే, నేను డ్రైవ్ చేయగలను" అని మీరు తీసుకునే ఆ ఒక్క క్షణిక అనాలోచిత నిర్ణయం, రేపు మీ ఇంటి గుమ్మం దగ్గర దీపం వెలిగించి వేయి కళ్లతో ఎదురుచూసే భార్యాపిల్లల నవ్వులను శాశ్వతంగా చిదిమేయవచ్చు అని అన్నారు. చీకటి పడుతుండగా "నాన్న.. ఎప్పుడు వస్తావు?" అని అడిగే ఆ పసిపాప పిలుపు కన్నతల్లి కన్నీటి శోకంగా మారకూడదంటే, మీ చేతులు మారణాయుధాలుగా మారకముందే మేల్కొనాలన్నారు. రోడ్డు మీద మీ నిర్లక్ష్యం మరో అమాయక కుటుంబాన్ని అనాథగా మార్చవచ్చు లేదా మిమ్మల్ని మీ వారికి కాకుండా చేయవచ్చు. మీరు సేవించే ఆ మత్తు సీసా కంటే, మీ మీద ఆధారపడిన మీ కుటుంబం చాలా గొప్పదని గుర్తుంచుకోండి అని అన్నారు. మీ ఒక్క క్షణికానందం.. జీవితాంతం తీరని విషాదంగా మిగిలిపోకూడదు అని అన్నారు. కామారెడ్డి జిల్లాలో మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ ఏడాది జనవరి 1 నుండి మే 8 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 3,510 మందికి కోర్టులు శిక్షలు విధించాయి. వీరిపై మొత్తం ?42,01,000 భారీ జరిమానా విధించగా, సమాజ భద్రతను దృష్టిలో ఉంచుకుని 508 మందికి జైలు శిక్షలు ఖరారయ్యాయి. ఈ చర్యలు మద్యం సేవించి వాహనం నడపడం పట్ల పోలీసులు ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నారో స్పష్టంగా తెలియజేస్తున్నాయి అని గుర్తు చేశారు. శిక్షల తీవ్రతను పరిశీలిస్తే, 499 మందికి ఒక రోజు నుండి ఐదు రోజుల వరకు జైలు శిక్షలు పడగా, నేర తీవ్రత ఎక్కువగా ఉన్న





తొమ్మిది మందికి వారం నుండి 15 రోజుల వరకు జైలు శిక్ష విధించారు. అదేవిధంగా ఇద్దరు నిందితులకు ఏకంగా 31 రోజుల పాటు జైలు శిక్ష ఖరారైంది. ఈ గణాంకాలే సాక్ష్యంగా, మద్యం తాగి రోడ్డు మీదకు వస్తే కేవలం జరిమానాతో తప్పించుకోవడం సాధ్యం కాదని, అవసరమైతే జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ, మద్యం మత్తులో వాహనం నడపడం అనేది కేవలం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదని, అది ప్రాణాలతో చెలగాటమాడటంతో సమానమని హెచ్చరించారు. "మద్యం మత్తులో వాహనం నడుపుతున్నప్పుడు స్టీరింగ్‌పై ఉన్నది మీ చేయి కాదు... అది యమపాశం" అని పేర్కొంటూ, కేవలం జరిమానా కట్టి తప్పించుకోవచ్చనే భావన పూర్తిగా తప్పని స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన వారిపై చట్టప్రకారం ఒక రోజు నుంచి నెల రోజుల వరకు జైలు శిక్షతో పాటు జరిమానాలు పడే విధంగా చర్యలు తెసుకుంటున్నాం అని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడం పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పి అన్నారు.

# ప్రభుత్వ నిధుల దుర్వినియోగం చేస్తున్నారు







**బెల్లంపల్లి మే 09(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందివ.ఈ సందర్భగా బీ ఆర్ ఎస్ కౌన్సిలర్స్ మాట్లాడుతూ...బెల్లంపల్లికి వచ్చిన 3 కోట్ల డీఎంఎఫ్టీ నిధులను దుర్వినియోగం చేస్తుంబరని,స్థానిక ఎమ్మెల్యే ఆ నిధులను కొన్ని వార్డులకే పరిమితం చేసారన్నారు. అవ్వికూడా బెల్లంపల్లికి కేవలం కోటి 50 లక్షలు,కేటాయించారన్నారు.దాంట్లో నుండి ఎమ్మెల్యే కేవలం 70 లక్షలే బెల్లంపల్లి కీ పరిమితం చేసారన్నారు.బెల్లంపల్లి పట్టణ ప్రజలమీద ఎమ్మెల్యే కు ఎందుకు ఇంత పక్షపాత ధోరణి చూపిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.ఎమ్మెల్యే స్థానికుడు కాకపోదాం వల్ల బెల్లంపల్లికీ ఆ నిధులు అవసరం లేదనుకున్నాడా అంతుచ్చిక్కడం లేదన్నారు.డీఎంఎఫ్టీ నిధుల టెండర్లు మున్సిపల్ ద్వారా పెట్టించాలి,ఆలా పెట్టించకుండా ఎంపీడీఓ ద్వారా పెటించారన్నారు.అంత పీఏ చేతులమీదుగా అన్ని టెండర్లు నడుస్తునాయన్నారు.పీ ఏ లకు ముడుపులు చెల్లిస్తే టెండర్లు ఇస్తున్నారన్నారు.బెల్లంపల్లి మున్సిపాలిటీ ద్వారా విజయనిధి వ్యవస్థ ఉంది దానిద్వారా టెండర్లు ఇవొచ్చు కదాని వారు ప్రశ్నించారు. ఎక్కడి వారికో టెండర్లు ఇస్తే వారు చేసే రోడ్లు పనులు కానీ ఇతర పనులు గాని వాటిలో నాణ్యత ఉండడం లేదన్నారు.కేవలం 34 వార్డులల్లో కాంగ్రెస్ కేవలం కోటి 40 లక్షలు మాత్రమే బెల్లంపల్లి టౌన్ కు ఇచ్చారు. మిగిలింది రూరల్ కు ఇచ్చారన్నారు.బెల్లంపల్లి 7వ వార్డులో 38 లక్షల వర్క్ పెట్టారని,ఆ ఒక్క వార్డ్ ప్రజలు ఓట్లు వేస్తేనే ఎమ్మెల్యే గా గెలిచాడా అని ప్రశ్నిచారు.మిగిన వార్డ్ లల్లో ఎందుకు వర్క్ చేయడం లేదన్నారు.ప్రభుత్వ కాలశాలకు వెళ్లే దారిలో అసలు రోడ్డే లేకుండా ఉంది ప్రజలు నానా ఇబ్బదులు పడుతున్నారు.అక్కడ కేటాయించచ్చు కదాన్నారు.అలాగే అమృత్ స్కీమ్ కింద కేంద్ర నిధులు 67 కోట్లు మంజూరయ్యాయన్నారు.అవి బెల్లంపల్లి నుండి గోదావరి నీటి ప్రాజెక్టు 1 1/2 లో పూర్తి కావాల్సి ఉండగా అదికూడా జాప్యం జరుగుతుందన్నారు.మరిప్రజలకు నీటి కష్టాలు ఎప్పుడు తిరుతయాన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు,నాయకులు తదితరులు పాలుగొన్నారు.

# కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి 18వ వర్ధంతి సందర్బంగా అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళులు

**బెల్లంపల్లి మే 09(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి పట్టణం కొత్త బస్టాండ్ దగ్గర గల అమరవీరుల స్తూపం వద్ద కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి 18వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఎంసీపీఐ యూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...కామ్రేడ్ భీం రెడ్డి నర్సింహా రెడ్డి నేటి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కర్విరాల కొత్తగూడెంలో 1922 మార్చి 15న భీం రెడ్డి రాంరెడ్డి - చొక్కమ్మ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు. కామ్రేడ్ బియన్ విద్యార్థి దశలో తన 14వ ఏట తన గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో నాటి దొరల ఆగడాలు,నైజాం రజాకార్ల దౌర్జన్యాలు చూసి సహించలేక నాటి ఆంధ్రమహాసభ కార్యక్రమాలకు ఆకర్షితులై క్రమక్రమంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నేతృత్వం వహించిన ఆరుగురు అగ్రగణ్యులలో ఒకరై యావత్ తెలంగాణ సమాజానికి క్యూబా క్యాస్ట్రో గా మారినారు.నాటి నైజాం,గ్రామాల్లో దొరలు,భూస్వాములు సాగిస్తున్న వెట్టిచాకిరికి,ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలందరినీ చైతన్యం చేసి సాయుధులుగా మలచడంలో,తుపాకీ కాల్చడంలో,దొరలను గడగడలాడించి, ఊదర బాంబుల ద్వారా దొర పీచాలను అణిచివేసి,ఎక్కడ అరాచకం ఉంటే అక్కడ ప్రత్యక్షమై వెట్టి మనుషులు, మట్టి మనుషులను పోరాట యోధులుగ తీర్చిదిద్దిన అగ్రశ్రేణి నేత కామ్రేడ్ బియన్,పది లక్షల ఎకరాల భూపంపిణీలో మూడు వేల గ్రామ రాజ్యాల నిర్మాణంలో అగ్రశ్రేణి పాత్ర కామ్రేడ్ బియన్ దన్నారు.సాయుధ పోరాట సమయంలో మొదట ఆయుధం చేపట్టి విరమణ సమయంలో చివరికి ఆయుధం ఒదిలిన నేత కామ్రేడ్ బి యన్,ప్రపంచ విప్లవోద్యమంలో చేగువేరా చెరుగని ముద్ర వేసినట్లుగా తెలంగాణ సాయుధ పోరాటంలోను, పోరాట విరమణ తరువాత సాగిన మహత్తర విప్లవ ఉద్యమాల్లో చెరుగని ముద్ర వేసిన కామ్రేడ్ బియన్ ని ప్రముఖ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు చుక్క రామయ్య తెలంగాణ క్యాస్ట్రోగా కామ్రేడ్ బియన్ ను అభివర్ణించారు.అంటే బియన్ ఎంత ప్రాముఖ్యత కలిగిన పాత్ర తెలంగాణ సమాజంలో నిర్వహించారో దీన్ని బట్టి విదితం అవుతుందన్నారు.ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో తరువాత సిపిఎం పార్టీలో ప్రజల కోసం,ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ అనేక ప్రజా విజయాలు ప్రజలకు సాధించి పెట్టిన కామ్రేడ్ బియన్ 2 సార్లు ఎమ్మెల్యే గా,మూడు సార్లు యంపిగా గెలుపొందిన తీరు చట్ట సభల్లో పీడిత ప్రజా పక్షాన జరిపిన పోరాటం పార్లమెంటు వెలుపల నిర్మించిన



అనేక ప్రజా ఉద్యమాలకు కామ్రేడ్ బియన్ నేతృత్వం వహించిన తీరు నేటి తరానికి ఆదర్శశీ అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం సామాజిక సమస్యను అణిచివేతను గుర్తించటంలో వైఫల్యం కారణంగా అనేక ప్రజా ఉద్యమాలు బలహీన పడినాయని అందుకు సామాజిక న్యాయం కోసం త్యాగం చేయాలని పిలుపునిచ్చారు. యంసిపిఐ(యు)పోలిటి బ్యూరో సభ్యులుగా అఖిలభారత రైతు నేతగా సూర్యాపేట ప్రాంతానికి గోదావరి జలాలు సాధించాలని ప్రజా ఉద్యమం నిర్మించి నాటి ముఖ్యమంత్రి చే తిరుమలగిరిలో శ్రీ రాంసాగర్ 2వ దశకు శంకుస్థాపన చేసి గోదావరి జలాలను సాధించారు.నల్గొండలో యూనివర్సిటీ, బీబీనగర్ నుంచి నడికుడ రైల్వే లైన్ సాధన పోరాటంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు.ఈ లాంటి త్యాగధనుల చరిత్ర భవిష్యత్ తరాలకు అందించటానికి నేటి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని, అందుకు కామ్రేడ్ బియన్ ను కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని,నల్గొండ యూనివర్సిటీ కిబియన్ పేరు పెట్టాలని,యస్,ఆర్,యస్,పి, రెండొవ దశకు బియన్ పేరు పెట్టడం ద్వారా తెలంగాణ పోరాట వారసత్వాన్ని గౌరవించిన వారు అవుతారని యంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎంసీపీఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్,అఖిలభారత మహిళా సమాఖ్య కార్యదర్శి కాంపల్లి రాధా తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం మే 09 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండల కేంద్రంలో వివాహ వేడుక సందడి నెలకొంది..చండూరు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అంగడిపేట గ్రామానికి చెందిన మిత్రుడు ఇరిగి వెంకటేశం కుమారుడి వివాహ మహోత్సవం స్థానిక భారతి చంద్ర గార్డెన్స్ లో అత్యంత వైభవంగా జరిగింది..ఈ వివాహ వేడుకకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు..కళ్యాణ మంటపానికి చేరుకున్న ఆయనకు ఇరిగి వెంకటేశం కుటుంబ సభ్యులు ఘనస్వాగతం పలికారు..ఈ సందర్భంగా పున్న కైలాష్ నేత నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు..వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆయన ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో పున్న కైలాష్ నేతతో పాటు చండూరు మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ కలిమికొండ పారిజాత-జనార్ధన్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, ముఖ్య నాయకులు నల్ల చంద్రయ్య, పున్న కైలాష్ నేత టీం బృందం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పలువురు ప్రముఖులు,అంగడిపేట గ్రామ నాయకులు, కార్యకర్తలు మరియు ఇరిగి వెంకటేశం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..ఈ వివాహ వేడుకలో కాంగ్రెస్ శ్రేణుల సందడి నెలకొంది..జిల్లా అధ్యక్షుడు స్వయంగా వచ్చి ఆశీర్వదించడంతో ఇరిగి వెంకటేశం కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ కట్టంగూర్ మే 09 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత శనివారం నల్లగొండ పట్టణంలో ఒక వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..నకిరేకల్ నియోజకవర్గం, కట్టంగూర్ మండలం, పరడ గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు దండెంపల్లి శ్రీరాములు కుమార్తె వివాహ మహోత్సవం నల్లగొండ పట్టణంలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది..ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పున్న కైలాష్ నేత, నూతన వధూవరులను పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు..వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు..ఈ సందర్భంగా ఆయన శ్రీరాములు కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించి, వారికి తన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పున్న కైలాష్ నేతతో పాటు జిల్లా స్థాయి నాయకులు, మండల కాంగ్రెస్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు మరియు దండెంపల్లి కుటుంబీకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు..వివాహ వేడుకకు తరలివచ్చిన అతిథులతో ఫంక్షన్ హాల్ సందడిగా మారింది...

# ఉచిత కంటి వైద్య శిబిరం అందరి సహకారంతో విజయవంతం!

ముగింపు సభకు విశేష స్పందన.





**పత్తికొండ మే9 అఖండ భూమి న్యూస్:** పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు,యువస్పందన సొ సైటీ ఆధ్వర్యంలో బెంగళూరు చిట్టెం హ నుమాన్ ప్రసాద్,చెన్నై శంకర నేత్రాలయ ఆసుపత్రి వారి సహకారంతో గత పది రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిం ది.శనివారం పత్తికొండ ప్రభుత్వ జూని యర్ కళాశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ముగింపు సభ జరిగి నది.ఈ కార్యక్రమానికి కంటి వైద్య ని ర్వాహకులు చిట్టెం హనుమాన్ ప్రసాద్, శాంతి,ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ అ సిస్టెంట్ కమిషనర్ సురేష్ కుమార్,క ర్నూల్ వాటర్ రిసోర్స్ డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ కృష్ణ నాయక్, పూ ర్వ విద్యార్థులు శివయ్య,రామకృష్ణ, వీ రేశప్పలు హాజరయ్యారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ చదువుకొని ఉ న్నత స్థాయిలో ఉన్న వారు పుట్టిన ఊరి కోసం ఏదో ఒక విధంగా సేవా కార్యక్ర మాలు నిర్వహించడం సంతోషంగా ఉం దన్నారు. మన పత్తికొండలో ఉచిత కం టి వైద్య శిబిరాలు నిర్వహించి ఇక్కడే చికిత్సల అనంతరం కంటి ఆపరేషన్లు చేయడం జరిగిందని,90 మంది కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారు సం తోషంగా ఉన్నారని వారు తెలిపారు. ప త్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు మరియు యువ స్పందన సొసైటీ సభ్యులు ఆధ్వర్యంలో అందరి సహకారంతో ఉచిత కంటి వై ద్య శిబిరం దిగ్విజయంగా ముగిసిందని పేర్కొన్నారు.అనంతరం ఉచిత కంటి వై ద్య శిబిరంలో చెన్నైశంకర్ నేత్రాలయ ఆ సుపత్రి డాక్టర్లు,సిబ్బందికి మరియు వా లంటీర్లకు మెమోంటో,శాలువాలతో స న్మానం చేయడం జరిగింది.కంటి ఆప రేషన్లు చేయించుకున్న ఆస్పత్రి వైద్యు లు వారికి సలహాలు, సూచనలు అంద జేశారు.ఈ కార్యక్రమంలో యువ స్పంద న సొసైటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు సురేం ద్ర, లక్ష్మన్న,సెక్రటరీ నాగరాజు,సభ్యులు మధు,రమేష్,గిరీష్,రాజేశ్వరి,పూర్వ వి ద్యార్థులు మహబూబ్ బాష,శ్రీధర్, మ ద్దిలేటి రెడ్డి, జిలాన్, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టలు అందజేసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణ వడ్లూరు చెందిన గోనుగొప్పల సావిత్రి- లింగం గారి కూతురు సాక్షి ( హేమలత) పెళ్లికూతురి ,కుటుంబ సభ్యులు లిటీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టలు స్వయంగా పెళ్లి కార్యక్రమంలో వచ్చి పుస్తె మట్టలు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో, ప్రధాన కార్యదర్శి,జూలూరి సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, మాజీ కౌన్సిలర్లు, సలీం, రంగ రమేష్ గౌడ్, బండారి శ్రీకాంత్, సునీల్ గౌడ్, ఆబిద్, అరుణ్, శశి, ఉన్నారు.

# ప్రపంచాన్ని కలవరపెడుతున్న హంతా వైరస్.. దేశాలకు డబ్ల్యూహెచ్ ఓ హెచ్చరికలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 09 (అఖండ భూమి న్యూస్):** కోవిడ్‌ను మించిన ప్రమాదకర వైరస్‌గా భావిస్తున్న హంతా వైరస్ ప్రపంచ దేశాల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ వైరస్ శరవేగంగా వ్యాపిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) హెచ్చరిస్తూ, వైరస్ నియంత్రణ కోసం వివిధ దేశాలతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించింది. తాజాగా డచ్ క్రూయిజ్ షిప్‌లో హంతా వైరస్ బారినపడి ముగ్గురు మృతి చెందగా, ఆ నౌకలో 23 దేశాలకు చెందిన 149 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వైరస్ మరింత వ్యాపించకుండా అన్ని దేశాలను అప్రమత్తం చేసినట్లు డబ్ల్యూహెచ్ఓ తెలిపింది.

# ప్రజా పాలనలో గ్రామాల అభివృద్ధి చేసుకోవడంలో సర్పంచులు ముందుండాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 09 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా మాచారెడ్డి మండలంలోని సర్పంచులు పాలకవర్గాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. శనివారం గజ్జ నాయక్ తాండ రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇరిగేషన్ ఏయ్ వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామాల్లో ప్రజా పాలనలో భాగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రణాళికలో పూడిక తీయడం, ముళ్లపొదలను తొలగించడం, నీటిని సమృద్ధిగా వాడటం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎస్ టి ఎల్ పరిధిలోని పనులపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. విరుద్ధమైనటువంటి పనులు చేపడితే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయా గ్రామ సర్పంచులు పంచాయతీ పాలకవర్గాల ఏకగ్రీవంతో పల్లెలను ప్రగతి ప్రణాళికలో ముందుండే విధంగా చర్యలు చేపట్టి గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావుల చంద్రశేఖర్, గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన : నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మునుగోడు మే 09 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు పున్న కైలాష్ నేత శనివారం నాడు మునుగోడు మండలంలోని గుండ్లోరిగూడెం ఎక్స్ రోడ్డు వద్ద గల ఆర్.కే. గార్డెన్స్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యారు..మునుగోడు మండలం, కొరటికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త, ఆత్మీయ సోదరుడు శిర్గమల్ల కిషోర్ వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది..ఈ వేడుకకు ప్రత్యేకంగా విచ్చేసిన పున్న కైలాష్ నేత,నూతన వధూవరులను పుష్పగుచ్ఛంతో అభినందించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నిండు నూరేళ్లు ఆశీర్వదించారు..ఈ వివాహ వేడుకలో పున్న కైలాష్ నేత గారితో పాటు నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మరియు పార్టీ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..వివాహ వేడుకకు విచ్చేసిన సందర్భంలో కైలాష్ నేత అక్కడకు వచ్చిన పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులతో ఆత్మీయంగా ముచ్చటించారు..నియోజకవర్గంలోని ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో కిషోర్ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వధూవరులను దీవించారు...

### లలితా పారాయణ గ్రూపు
## సభ్యులకు బహుమతులు అందజేత



**అనకాపల్లి జిల్లా నాచవరం మండలం మే 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరంఎ గోపాలకృష్ణ మండల కేంద్రంలో గల శ్రీ శ్రీ శ్రీ శక్తి పంచాయతన ఆలయ ప్రాంగణంలో జిల్లా పరిషత్ పీఎం స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు వి. గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఇతిహాసాలు అయినటువంటి శ్రీ రామాయణ మహాభారతాలకు సంబంధించిన విషయములు పై లలిత పారాయణం గ్రూపు సభ్యుల మధ్య క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు మాజీ పామాయిల్ కార్పొరేషన్ డైరెక్టర్ పైల పోతురాజు నాతవరం మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వై. తారకేశ్వరరావు విజేతలకు బహుమతి ప్రధానం చేశారు ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ శ్రీ రామాయణము కేవలం పారాయణ గ్రంథము కాదు ఆచరణ ప్రధానమైన గ్రంథమని చెప్పారు అలాగే ఎస్సై వై తార్కేశ్వరావు మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మికమైన కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి యువతకు చెడు మార్గంలో వెళ్లకుండా భక్తి భావంలో మెలుగుతూ దేశానికి రాష్ట్రానికి గ్రామానికి గ్రామ పెద్దలకు తల్లిదండ్రులకు పేరు వ్యాంతులు తెచ్చే విధముగా ఆధ్యాత్మిక సేవలో యువత యువకులు మహిళలు చిన్నారులు ఉండడానికి దోహదపడుతుందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతి గ్రహీత లైన ఎర్ర భారతి ఎర్ర వాణి ఎర్ర ప్రకాష్ అరవ శ్రీనివాస్ కొమ్మన వరహాలు బాబు మరియు గ్రూపు సభ్యులందరూ ఆనందస్వంలో పాల్గొన్నారు వీరికి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు భక్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులు కన్నెర్ర చేస్తే కాంగ్రెస్ ఖతం

బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రతి ధాన్యం గింజను కొలువలు చేసింది..

-కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు తీవ్రంగా నష్టపోయారు..

-దాడులు చేయడం,ప్రశ్నిస్తే కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది..

-మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే: 09 (అఖండ భూమి న్యూస్) :** ఆర్మూర్, పెర్కిట్ లోని వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు చేస్తున్న ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి శనివారం మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి ప్రతి వడ్ల గింజలు ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఒక్క గింజ వదిలిపెట్టకుండా కొనుగోలు చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రశ్నిస్తే దాడులు చేయడం, కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతుబంధు, రైతు భరోసా, రైతు బీమా ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, లారీల కొరతను కాంగ్రెస్ ప్రభుత్వమే సృష్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ రైతుల పక్షపాతి అన్నారు. 6 గ్యారంటీలు అమలు చేయక ప్రజలను మోసం చేసిందన్నారు. అకాల వర్షాలతో మరి ధాన్యం తడిచిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా దొడ్డ రకం, సన్న రకం వరి ధాన్యాలను ప్రభుత్వం కొనేలా చర్యలు చేపట్టాలని, లేదంటే రైతులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు.

## అకాల వర్షాలతో నష్టపోయినఅరటి తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.తాటిపర్తి





**మే 09 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల,ఆర్ సి నియోజకవర్గం లోని దోర్నాల మండలం బొమ్మలాపురం గ్రామంలో అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన అరటి తోటల రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని యర్రగొండపాలెంనియోజకవర్గ వైసీపీ శాసనసభ్యులు తాటిపర్తి డిమాండ్ చేశారు.శనివారం నాడుఅయన స్వయంగా అరటి పొలాలను సందర్శించి పరిశీలించారు.అదేవిదంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పంటలు పూర్తిగా నేలమట్టమైనా ఇప్పటివరకు ఒక్క అధికారి కూడా రాలేదని విమర్శించారు.వెంటనే అధికారులు వచ్చి నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.లేదంటే మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## మాచవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వాహకులు నరసింహారావు




**మాచవరం మే 09 (అఖండ భూమి న్యూస్):** మాచవరంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం కాటూరి మెడికల్ కాలేజీ హాస్పిటల్ వారి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు చిట్టిప్రోలునరసింహారావు శనివారం తెలిపారు గురజాల శాసనసభ్యులు ఎరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతో మాచవరం టిడిపి నాయకుల. సహకారంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు.ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులతోపాటు మెరుగైన వైద్యం ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారికి ఉచిత ఆపరేషన్లు కూడా నిర్వహిస్తున్నామన్నారు మాచవరం మండలం ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నరసింహారావు కోరారు

## కత్తిపూడిలో ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట

ఈ మహా యజ్ఞంలో పాల్గొన్న భక్తులకు ధన్యవాదాలు

ఏపీఆర్డిసి డైరెక్టర్ వెన్నా శివ





**మే 09 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయం,శ్రీ గోపాలకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ సభ్యులు వెన్నా ఈశ్వరుడు (శివ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవాలు సంప్రదాయ వైదిక పద్ధతుల్లో భక్తిమయ వాతావరణంలో సాగాయి.కార్యక్రమాలు గణపతి పూజతో ప్రారంభమై,అనంతరం ప్రత్యేక హోమాలు,యాగాలు,వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నిర్వహించబడ్డాయి.తదుపరి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన,మహా కుంభాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా,ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి.సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ఆలయం అద్భుత శిల్పకళా నైపుణ్యంతో భక్తులను ఆకట్టుకుంది.స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల సౌకర్యార్థం మహా అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించగా, వేలాదిమంది భక్తులుఅన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నిర్వహించారు.తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు,జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్,మాజీ ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్,జిల్లా మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,శివభక్తులు గాబు కృష్ణమూర్తి,గౌతు నాగు కేలంగి జన,కంచిబోయిన శ్రీను,సాదనాల లక్ష్మీబాబు,కొయ్యా రమణ,గౌతు ఎర్రబాబు,గౌతు అర్జునబాబు,కర్రి బుజ్జి,గ్రంధి చక్రి తదితరులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలందించారు.అలాగే భక్తులకు,ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అందరి ఉత్తీర్ణతే లక్ష్యం

పదోతరగతి తప్పిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



**మే 09 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం అ భూమి:ఇటీవల వెలువడిన పదోతరగతి పరీక్షల్లో ప్రభుత్వ బడుల్లో కొంత మంది విద్యార్థులు ఉత్తీర్ణత కాలేకపోయారు. అటువంటి వారికి యర్రగొండపాలెం మండల విద్యాశాఖాధికారి కార్యాలయం పరిధిలోని పలు పాఠశాలల్లో 650 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 170 మంది విద్యార్థులు ఉత్తీర్ణత కాలేకపోయారు.వీరిందరికీ విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఈనెల 25 నుంచి పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభంకాను న్నాయి. పరీక్షలకు ఒక రోజు ముందు వరకు ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేస్తున్నారు.ఆయా పాఠశాలలో ఏ ఏ పాఠ్యంశాల్లో విద్యార్థులు పాస్ కాలేదో గుర్తించి వారికి ఆయా సబ్జెక్ట్ టీచర్ల చేత శిక్షణ ఇప్పిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 8.00 నుంచి 12:00 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహి స్తున్నారు. ఏ రోజుకి ఆరోజు పరీక్షలు సైతం నిర్వహించి అందులో వచ్చిన మార్కులు ఆధారంగా మరింత తర్ఫీదు ఇస్తున్నారు.ఈ తరగతులను ప్రతిరోజు విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.

**ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత సాధించాలి**

ఎంఈఓలు పెద్దింటి ఆంజనేయులు, మల్లు నాయక్ పదోతరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత కాని ప్రతి విద్యార్థి సప్లిమెంటరీ పరీక్షల్లో పాస్ కావాలనే నిర్ణయంతో ప్రత్యేక తరగతులను ఆయా పాఠశాలల్లోనే నిర్వహిస్తున్నాం. ప్రతి రోజు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో సబ్జెక్ట్ టీచర్లతో ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



**పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు ఎంఈఓలు భరోసా**

పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా,తిరిగి మంచి ఫలితాలు సాధించాలని ఎంఈఓ అన్నారు.యర్రగొండపాలెం మండలంలోని ఫెయిలైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారికి భరోసా కల్పించారు. పాఠశాలలో నిర్వహించే రెమెడియల్ తరగతులకు హాజరుకావాలని,తద్వారా విజయం సాధించవచ్చని విద్యార్థులు,తల్లిదండ్రులకు వివరించారు. ఫెయిల్ కావడం విద్యా ప్రయాణానికి ముగింపు కాదని, పట్టుదలతో ప్రయత్నిస్తే తప్పకుండా పాస్ అవుతారని తెలిపారు. మండలంలోని ఉన్నత పాఠశాలల్లో రెమెడియల్ తరగతులు సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జనసేన ఇన్చార్జి సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ సత్యనారాయణ







**నాతవరం మే 09 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం మాధవ నగరం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పనుల తీరును దగ్గరగా పరిశీలించిన వారు ఉపాధి శ్రామికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం ఉపాధి హామీ పనులు మరింత పారదర్శకంగా జరుగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, శ్రామికులకు ఉపాధి హామీ పనులు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణాభివృద్ధికి ఉపాధి హామీ పథకం కీలకంగా మారిందన్నారు. ప్రస్తుతం 125 రోజుల పనిదినాల కల్పన ద్వారా పేద కుటుంబాలకు ఉపాధి భరోసా లభిస్తోందన్నారు. రోజుకు 305 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. చెరువుల పూడికతీత, కాలువల శుభ్రత, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి పనుల ద్వారా గ్రామాలకు శాశ్వత ప్రయోజనం కలుగుతోందని పేర్కొన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా పనుల్లో పాల్గొంటున్న శ్రామికులకు మజ్జిగ పంపిణీ చేసి వారి ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని అధికారులు, ఫీల్డ్ సిబ్బందికి సూచించారు. శ్రామికులకు వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, పనుల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని అన్నారు. గ్రామ ప్రజలు కూడా పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఉపాధి హామీ ద్వారా కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం లభిస్తోందని తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో పాటు పేదలకు ఉపాధి దొరకడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాపవరం ఎంపీడీవో శ్రీనివాస్ జనసేన మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ జనసేన నాయకులు గుడివాడ కృష్ణ , మాజీ ఎంపిటీసీ శివలంక మల్లేశ్వరరావు, ప్రవీణ్, గోవిందు, వీఆర్పీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూనిశెట్టి భారతి ఉల్లి రమణ గ్రామస్థులు పాల్గొన్నారు.

## దైవ సేవకులు మొదటి ప్రాధాన్యత పరిచర్యకే ఇవ్వాలి - బ్రదర్ సింగా రాజేష్





**దోర్నల మే 09 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ మంత్లీ మీటింగ్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ - జమ్మి దోర్నాల గ్రామంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చాట్ల ఇర్మియా గారి ఆధ్వర్యంలో దేవునికి మహిమకరంగా జరిగింది. సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ బ్రదర్ సింగా రాజేష్ గారు దైవ సందేశం అందిస్తూ లోకములో చెడు వ్యసనాల ద్వారా నశించిపోతున్న అనేక ఆత్మలరక్షణ కొరకు ప్రయాసపడుతున్న దైవసేవకులందరూ సత్య సువార్తను ప్రకటిస్తూ మొదటి ప్రాధాన్యత పరిచర్యకు మాత్రమే కేటాయిస్తూ అనంతరం ఏసుక్రీస్తు చూపిన ప్రేమ మార్గం నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమిస్తూ వారి ఇబ్బందులలో సహాయ సహకారాలు అందించాలని ఉపదేశించడం జరిగినది. పాస్టర్ యలకపాటి అవులయ్య (గాంధీ) మాట్లాడుతూ దైవ సేవకులు జ్ఞాన యుక్తమైన తియ్యని మాటలు మాట్లాడకుండా దేవుడు చెప్పినవి చెప్పినట్లుగా వాక్య పరిచర్య చేయాలని సేవకులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.పాస్టర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ చాట్ల ఇర్మియా కుమారుడు చాట్ల గౌతమ్ జన్మదిన సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ బుట్టి పాల్ స్పర్జన్ చాట్ల గౌతమ్ చేత కేక్ కటింగ్ చేయించి గౌతమ్ యొక్క ఉజ్వల భవిష్యత్తు కొరకు ప్రార్థించడం జరిగింది. జీసస్ హీలింగ్ మినిస్ట్రీస్ ఫౌండర్ సింగా ఏసన్న, క్రైస్ట్ చర్చ్ సంఘ కాపరి దైవజనులు అగస్టిన్ అన్న, రక్షణ కృప ప్రార్థన మందిరం జార్జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రెవరెండ్ యలకపాటి ప్రేమన్న చాట్ల గౌతమ్ జన్మదిన సందర్భంగా గ్రీటింగ్స్ తెలియజేయడం జరిగింది.నూతనముగా అసోసియేషన్ లో జాయిన్ అయిన కొంతమంది సువార్తికులకు గుర్తింపు కార్డులు కమిటీ నాయకులు బహుకరించడం జరిగింది. దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం లో నీటి కొరకు సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ లైట్ బేరర్స్ రెండు వేల రూపాయలు బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రెవరెండ్ సింగా యేసుదానం,జాయింట్ సెక్రటరీ ప్రీచర్ బరిగేల జాన్ ప్రసాద్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సింగా సురేష్ బాబు, కాకర్ల రాజయ్య, సన్నెపోగు ప్రభుదాసు, పులుకూరి దానియేలు, ముండ్ల చిన్న కోటయ్య, ఎనిబేర రత్నమయ్య, జడ్డా నాగయ్య, గోన లివింగ్ స్టోన్, పులుకూరి కోటేశ్వరరావు, దర్శనం ఇమ్మానుయేల్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.నూతనముగా అసోసియేషన్ లో జాయిన్ అయిన కొంతమంది సువార్తికులకు గుర్తింపు కార్డులు కమిటీ నాయకులు బహుకరించడం జరిగింది.

## గుత్తికొండలో పలు దేవాలయాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని





**మాచవరం మే 09 (అఖండ భూమి న్యూస్):** పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామంలో గంగా పార్వతీ సమేత శ్రీ లోకేశ్వర స్వామి దేవస్థానం సీతారామచంద్రస్వామి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట సాయినాథ మందిరం పోలేరమ్మ తల్లి దేవాలయం పున ప్రతిష్ట వేడుకలకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హాజరయ్యారు అలాగే పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా కోటయ్య కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు ముందుగా గ్రామంలోని బొడ్రాయికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఆ స్వామివార్ల దయవల్ల ఈ పల్నాడు ప్రాంతం తో పాటు గురజాల నియోజకవర్గం సిభిక్షంగా ఉండి రానున్న కాలంలో పంటలు బాగా పండాలని రైతులకు వ్యవసాయం బాగుండాలని సందర్భంగా ఎమ్మెల్యే యా యరపతినేని శ్రీనివాసరావు కోరారు. ఆయా దేవాలయాల్లో పూజారులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా గుత్తికొండ గ్రామం కోలాహలంగా మారింది

## మల్లవోలు గ్రామానికి చెందిన గారపాటి మని దీప్తి గిన్నిస్ రికార్డ్



**మాచవరం మే 09 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మల్లవోలు గ్రామానికి చెందిన గారపాటి మణిదీప్తి గిన్నిస్ రికార్డు సాధించారు ప్రస్తుతం ఆమె బెల్లంకొండ మండలంలో ప్రస్తుతం వ్యవసాయ సహాయకురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. 2026 ఫిబ్రవరి 2న హైదరాబాదులోని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యూజికల్ కార్యక్రమంలో సుమారు 22 దేశాల నుండి 2000 మంది కీబోర్డు వాయిద్య కళాకారులు ఇందులో పాల్గొన్నారు వీరిలో 777 మంది విద్యార్థులు తమ ప్రతిభను చూపి ఎంపికయ్యారు పల్నాడు జిల్లా మాచవరం మండలానికి చెందిన మణిదీప్తికి శనివారం విజయవాడలోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన మణిదీప్తికి స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీయన్ దండిగి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందుకున్నారు ఈ సందర్భంగా మాచవరం మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు మణిదీప్తిని అభినందించారు మారుమూల గ్రామాల నుండి ఆణిముత్యాలుగా ఎదిగిన మణిదీప్తి గిన్నిస్ రికార్డు సాధించటం పట్ల ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## నిర్జలీకరణ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..

# వెంటనే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి..









చాలా సార్లు మనం తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపము. దీనివల్ల శరీరం నిర్జలీకరణ సమస్య బారిన పడుతుంది. ఈ సమయంలో తలతిరుగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఎక్కువగా శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు జరుగుతుంది. కనుక శరీరంలో నిర్జలీకరణ సమస్య రాకుండా ఉండటానికి పొరపాటున కూడా కొన్ని రకాల ఆహార పదార్థాలను తినొద్దు. ఎందకంటే కొన్నిరకాల ఆహార పదార్థాలను ఎందుకు తినొద్దో తెలుసుకుందాం. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.

వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది. చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది.



కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్ధాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి. బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్ధాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి.

## ఈ తప్పులు చేస్తున్నారా..? అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే.. ఇక ముమ్ముందు కష్టమే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? అనే విషయాలను తెలుసుకోండి.. ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం %-% తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు..

### ఎముకలు బలహీనంగా మారడానికి కారణాలేమిటి?

సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఆంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు. కాల్షియం విటమిన్ డి లోపం ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు



కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం ఈ రోజుల్లో పిల్లలు.



## కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం 2026

**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె మే 9 (అఖండ భూమి న్యూస్):** బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో శుక్రవారం కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం నిర్వహించరు అంగన్వాడీ కేంద్రం నందు శిక్షణ కార్యక్రమం అలాగే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగం గా కిషోర్ బాలికల జీవన నైపుణ్యాలు ఈ విధంగా మెరుగుపరచాలనే విషయంపై అవగాహన మరియు రక్తహీనత గురించి ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి వా=ఔ సునందకుమారి నందవరం సూపర్వైజర్ పద్మావతి సచివాలయం ఏఎన్ఎం మరియు 104 ఆరోగ్య సేవ కు సంబంధించి మీవ్రా కూడా పాల్గొనడం పిల్లలకు ఆరోగ్య సమస్యలపట్ల అవగాహన కల్పించడం జరిగింది అంతేకాకుండా ప్రస్తుతం ఉన్నటువంటి ఫ్లూ వ్యాక్సినేషన్ పై కూడా పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు, అంగన్వాడి వర్కర్స్, ఆశ వర్కర్స్, పేరెంట్స్ పాల్గొనడం జరిగింది

## సమగ్ర ఓటర్ జాబితా సవరణపై బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి




-ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

**ప్రత్తిపాడు మే 9 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ త్వరలో నిర్వహించనున్న సమగ్ర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు.కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడిలో మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసంలో శనివారం ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి బూత్ లెవెల్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ సమగ్ర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియపై బూత్ లెవెల్ ఏజెంట్లకు



పలు సలహాలు సూచనలు అందజేశారు. రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న సమగ్ర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియపై అప్రమత్తంగా వ్యవహరించవలసిన బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్లపై ఉందన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా అధికార ప్రభుత్వం అండదండలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓట్లను తొలగించే అవకాశం ఉందన్నారు.తమ పరిధిలో ఉన్న ఓటర్ల జాబితాను సరి చూసుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓట్లను చెక్కుచెదరకుండా చూడవలసిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. పశ్చిమ బెంగాల్, బీహార్, తమిళనాడు రాష్ట్రాల్లో సమగ్ర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ పేరుతో ఎన్నికల కమిషన్ లక్షలాది ఓట్లను తొలగించడం జరిగిందన్నారు. పొరపాటున ఓటు తొలగిస్తే మళ్లీ జాబితాలో చేర్చడం కష్టమన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నియోజకవర్గంలో 20 వేల ఓట్లు తొలగించడం జరిగిందని, దీంతో మమతా బెనర్జీ 12 వేల ఓట్ల తేడాతో ఓడిపోవడం జరిగిందన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని గ్రామ కమిటీలు,బూత్ లెవల్ ఏజెంట్లు ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి జమీల్ పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

## సేవామూర్తి లయన్ శ్రీ కోడూరి రంగారావు గారి 84వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

రోగులకు, సిబ్బందికి ఉచిత పండ్లు, భోజనాల పంపిణీ





**కాకినాడ జిల్లాజగ్గంపేట, మే 09 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట-గోకవరం రహదారిపై ఉన్న శ్రీ కోడూరి రంగారావు, శ్రీమతి సుబ్బలక్ష్మి లయన్స్ డిస్ట్రిక్ట్ ఐ హాస్పిటల్ స్థలదాత, దాతృత్వమూర్తి, వ్యవస్థాపక ట్రస్టీ మరియు అనేక సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి ప్రదాత అయిన లయన్ శ్రీ కోడూరి రంగారావు 84వ జన్మదినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. “మానవ సేవే మాధవ సేవ” అనే మహోన్నత సిద్ధాంతాన్ని జీవిత లక్ష్యంగా చేసుకుని, వ్యాపార రంగంలో రాణిస్తూనే అనేక దాతృత్వ, సేవా కార్యక్రమాలకు అండగా నిలిచిన శ్రీ రంగారావు అనేక మందికి ఆదర్శప్రాయులు. లయన్, వాకర్, స్వచ్ఛంద సేవా సంస్థలలో అనేక హోదాలతో సమాజ సేవలో నిరంతరం పాలుపంచుకుంటున్న ఆయన వ్యక్తిత్వం, సేవాభావం స్ఫూర్తిదాయకం. ఈ శుభ సందర్భంగా, శ్రీ రంగారావు గారి కుమారులు మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలోని లిశ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ కంటి ఆసుపత్రిలిలో శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగులకు, వారి అటెండర్లకు మరియు ఆసుపత్రి సిబ్బందికి ఉచితంగా పండ్లు, పౌష్టికాహారం, భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది, సేవా సంస్థల ప్రతినిధులు, స్థానికులు శ్రీ రంగారావు సేవలను కొనియాడారు. ఆ దేవదేవుని ఆశీస్సులతో ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా, ప్రశాంతంగా జీవిస్తూ ఇలానే మరెన్నో సంవత్సరాలు సమాజ సేవలో కొనసాగాలని అందరూ మనసారా ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమం శ్రీ రంగారావు గారి సేవా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## పాలచర్ల అనంతలక్ష్మి దివంగతికి సంతాపం

నాగేంద్ర చౌదరికుటుంబాన్ని పరామర్శించిన కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు



**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 09 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటకు చెందిన ఆధ్యాత్మిక, సామాజిక సేవా తత్పరులు, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ పాలచర్ల నాగేంద్ర చౌదరి గారి మాతృమూర్తి శ్రీమతి పాలచర్ల అనంతలక్ష్మి గారు మే 6, 2026 బుధవారం ఉదయం శివైక్యం చెందారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు శనివారం పాలచర్ల నివాసానికి విచ్చేసి నాగేంద్ర చౌదరి ని, కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. “పాలచర్లఅనంతలక్ష్మి నిరాడంబర జీవితం గడుపుతూ కుటుంబానికి, సమాజానికి ఆదర్శప్రాయంగా నిలిచారు. ఆమె మృతి పాలచర్ల కుటుంబానికి తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానులి” అని ఆయన అన్నారు. అనంతరం పోతుల మోహనరావు అనంతలక్ష్మి గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి సత్యనారాయణ, గండేపల్లి సొసైటీ చైర్మన్, బొల్లం రెడ్డి రామకృష్ణ, గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ సిగ్నల్ లేక అవస్థలు



**జి.మాడుగుల, మే 09 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం గడుతురు పంచాయతీ నెయ్యల బంధ గ్రామంలో సెల్ సిగ్నల్ సరిగా ఉండటం లేదని టీడీపీ నాయకులు కొండబాబు ఆరోపించారు.జియో సిగ్నల్ కోసం ఏర్పాటు చేసిన టవర్ పనికిరాకుండా పోయింది.సమీప గ్రామస్తులులైన బొందుల పనుకు నెయ్యలబంధ గ్రామస్తులు అత్యవసర సమాచారం పంపుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సంబంధిత జియో అధికారులు స్పందించి సిగ్నల్ పునరుద్ధరించాలని తెదేపా నాయకులు కొండబాబు కోరుతున్నారు

## గాయపడిన టిడిపి నాయకుడిని పరామర్శించిన ఎరిక్సన్ బాబు



**దోర్నాల మే 09 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గం లోని దోర్నాల మండలం, కొత్తూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు దుగ్గెంపూడి నాగిరెడ్డి ఇటీవల ట్రాక్టర్ రోటోవేటర్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకుని స్పందించిన యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మరియు దోర్నాల మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి శనివారం నాడు ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అయన ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలుసుకుని,ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు.అలాగే ఎటువంటి అవసరమైన ప్రతి సమయంలో పార్టీ అండగా ఉంటుందని,ఎలాంటి సహాయం కావాలన్నా ముందుంటామని గూడూరి ఎరిక్షన్ బాబు హామీ ఇచ్చారు.

## పిట్టు కనకా రెడ్డి సేవలు ఆదర్శనీయం

పీటా నాగమోహన్ కృష్ణ.



**చెరుకుపల్లి, మే 9.( సిహెచ్ రాంబాబు, రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి మే 9 (అఖండ భూమి న్యూస్):** పార్టీ బలోపేతానికి పిట్టు కనకా రెడ్డి అందించిన సేవలు తోటి కార్యకర్తలకు ఆదర్శనీయమని వైఎస్ఆర్సిపి నాయకులు పీటా నాగమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రాజవోలు గ్రామం రెడ్ల పాలెంలో కనకా రెడ్డి పార్థివ దేహాన్ని ఆయన సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కనకా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. పార్టీ ఒక నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయిందని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లుక్కా బాపనయ్య, మండల పార్టీ కన్వీనర్ వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి మరియు ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే మా బాధ్యత ఎస్ఐ భూపాలుడు






**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె మే 9 (అఖండ భూమి న్యూస్):** బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో నందివర్గం ఎస్సై భూపాలుడు మహిళల రక్షణే మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎస్ఐ భూపాలుడు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో డయల్ 100, డైల్ 112, దిశ యాప్ లు మహిళలకు మరియు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించడం జరిగినది. మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాలను గురించి అవగాహన కల్పించడం జరిగింది. బాల్యవివాహాలు నేరమని వాటి వల్ల మహిళలు ఎటువంటి సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందో గ్రామ ప్రజలకు వివరించడం అయినది. వ్యక్తులు సెల్ ఫోన్లో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు పంపడం వలన మరియు వివిధ సోషల్ మీడియా యాప్లలో షేర్ చేయడం వలన కలిగే నష్టాలను గురించి, అపరిచిత వ్యక్తులకు తమ వ్యక్తిగత సమాచారాన్ని చెప్పడం వలన మనకు ఎదురయ్యే సమస్యలను గూర్చి వివరించడం జరిగినది. ాశీషంశీ చట్టం గురించి మహిళలకు వివరించడం జరిగినది. అలాగే సైబర్ నేరాలను గురించి ఇతరులకు ఓటీపీలు చెప్పడం వలన కలిగే నష్టాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆదిత్య బిర్లా నుంచి సూపర్ టర్మ్ ప్లాన్.. అద్భుతమైన బెనిఫిట్స్..!

హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందించేలా ఈ 'ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్' రూపొందించింది. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, పాలసీదారుల సంక్షేమానికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. ఈ ప్లాన్.. భారతదేశపు విభిన్న ఆర్థిక సేవల దిగ్గజం ఆదిత్య బిర్లా క్యాపిటల్లో భాగమైన ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సరికొత్త ఏబీఎస్ఎల్ఐ సూపర్ టర్మ్ ప్లాన్‌ను ఆవిష్కరించింది. నిర్దిష్ట లక్ష్య ఆధారిత ఆర్థిక భద్రతను అందించడమే కాకుండా, అంతర్గతంగా హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందించేలా ఈ 'ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్' రూపొందించింది. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, పాలసీదారుల సంక్షేమానికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది.




**సూపర్ టర్మ్ ప్లాన్ అందించే మూడు రకాల కవరేజీ ఆప్షన్లు:** లెవెల్ కవర్ ఇది పాలసీ టర్మ్ అంతటా స్థిరంగా నిర్దిష్ట సమ్ అష్యూర్డ్‌ను అందిస్తుంది. పాలసీదారు మరణానంతరం ఈ మొత్తం ఒకేసారి, లేదా నెలవారీ ఆదాయం రూపంలో, లేదా ఈ రెండింటిని చెల్లిస్తుంది. పెరిగే కవరేజీ దీని ప్రకారం కాలక్రమేణా కవరేజీ పెరుగుతుంది. ఏటా సమ్ అష్యూర్డ్ 5 శాతం చొప్పున (సాధారణ వడ్డీ) పెరుగుతుంది. రిటర్న్ ఆఫ్ ప్రీమియంతో లెవెల్ కవర్: పాలసీ మెచ్యూర్ అయ్యేంత వరకు పాలసీదారు జీవించి ఉన్న పక్షంలో డెత్ బెనిఫిట్‌తో పాటు కట్టిన మొత్తం ప్రీమియంలు 100 శాతం వాపసు ఉంటుంది.

**ప్రయోజనాలు:** సమగ్ర ఆరోగ్య నిర్వహణ: పటిష్టమైన లైఫ్ ప్రొటెక్షన్‌తో పాటు పాలసీ టర్మ్ అంతటా హెల్త్ మేనేజ్‌మెంట్ సర్వీసులు అందించేలా ఈ ప్లాన్ రూపొందించింది. తద్వారా పాలసీదారులు తమ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పిస్తూనే, తమ ఆరోగ్యాన్ని కూడా పర్యవేక్షించుకుంటూ, సంరక్షించుకునేందుకు వీలవుతుంది.

**ఎన్‌హాన్స్‌డ్ లైఫ్ స్టేజ్ ప్రొటెక్షన్:** జీవితకాలంలో వివాహం, పిల్లలు పుట్టడం లేదా గృహ రుణం వంటి సందర్భాలను బట్టి సమ్ అష్యూర్డ్‌ను పెంచుకునేందుకు ఈ ఆప్షన్ ఉపయోగపడుతుంది. ఈ ఆప్షన్‌ను ప్రారంభంలోనే ఎంచుకోవాలి. నిర్దేశిత అర్హతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.

**తక్షణ క్లెయిమ్ చెల్లింపు:** సూపర్ టర్మ్ ప్లాన్ 'ఇన్‌స్టంట్ పేమెంట్ ఆన్ క్లెయిమ్ ఇంటిమేషన్' సదుపాయాన్ని అందిస్తుంది. దీని ద్వారా క్లెయిమ్ నమోదైన ఒక పని దినంలోగా నిర్దిష్ట మొత్తం చెల్లించబడుతుంది.

**డెత్ బెనిఫిట్స్:** పాలసీదారులు ప్రారంభంలోనే మూడు పే-అవుట్ ఆప్షన్లు అంటే ఏకమొత్తం, నెలవారీగా సమాన స్థాయిలో ఆదాయం, లేదా ఈ రెండింటి (ఇన్‌కం ప్లస్ లంప్సమ్)ను ఎంచుకోవచ్చు.

**వాయిదాలలో ప్రయోజనాలు:** అదనంగా స్టాజర్డ్ డెత్ బెనిఫిట్ ఆప్షన్‌తో నామినీ ఐదేళ్ల వ్యవధిలో బెనిఫిట్స్‌ను నెలవారీ వాయిదాల రూపంలో కూడా పొందవచ్చు.

**ఇన్‌కం బెనిఫిట్ కమ్యుటేషన్:** ఈ ప్లాన్‌లో కమ్యుటేషన్ ఆఫ్ ఇన్‌కం బెనిఫిట్ కూడా ఉంది. ఇన్‌కం బెనిఫిట్ అందుకునే వ్యవధిలో ఎప్పుడైనా సరే నెలవారీ ఆదాయ చెల్లింపులను ఏకమొత్తం కింద మార్చుకునేందుకు నామినీకి వెసులుబాటు ఉంటుంది. ఈ ప్లాన్ గురించి ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎండీ అండ్ సీఈవో మిస్టర్. కమలేష్ రావు మాట్లాడుతూ.. దీర్ఘకాలిక భద్రత, నిశ్చింతను కలిగించే బీమా పథకాలతో వ్యక్తులు, కుటుంబాలకు సాధికారత కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. సరళతరమైన కవరేజీ, పూర్తి స్థాయిలో హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలు, క్రిటికల్ ఇల్‌నెస్, వైకల్యం సహా జీవితపు అనిశ్చితుల నుంచి కూడా భద్రతను అందించేలా సూపర్ టర్మ్ ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు.

# కోట్లాది మంది సభ్యులను హెచ్చరించిన ఈపీఎఫ్‌వో.. ఎందుకో తెలుసా




పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన సేవల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని ఈపీఎఫ్‌వో ??సభ్యులకు సూచించింది. ఈపీఎఫ్‌వో ??తన అన్ని పార్టీలకు సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా చేయడానికి అనేక మెరుగుదలలు చేసిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.. (ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్) తన సభ్యులను థర్డ్ పార్టీ ఏజెంట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఖాతాకు సంబంధించిన చాలా ముఖ్యమైన, ప్రైవసీ సమాచారాన్ని మరే ఇతర వ్యక్తితోనూ పంచుకోవాల్సిన అవసరం లేదని సూచించింది. దీని వల్ల ఎలాంటి ప్రమాదం, మోసాన్ని నివారించవచ్చని తెలిపింది. తమ పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన సేవల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని ఈపీఎఫ్‌వో ??సభ్యులకు సూచించింది. ఈపీఎఫ్‌వో ??తన అన్ని పార్టీలకు సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా చేయడానికి అనేక మెరుగుదలలు చేసిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. లో వివిధ ప్రైవేట్, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు లేదా మాజీ ఉద్యోగులు 7 కోట్లకు పైగా సభ్యులు ఉన్నారు. ఈపీఎఫ్‌వో ప్రకటన ప్రకారం.. అనేక సైబర్ కేఫ్ ఆపరేటర్లు లేదా ఫిన్‌టెక్ కంపెనీలు అధికారికంగా పూర్తిగా ఉచిత సేవలకు సభ్యుల నుండి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. చాలా సందర్భాలలో ఈ ఆపరేటర్లు ఆన్‌లైన్ ఫిర్యాదు ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగిస్తారు. దీనిని ఏ సభ్యుడు అయినా ఉచితంగా ఉపయోగించవచ్చు. ఈపీఎఫ్‌వో సంబంధిత సేవల కోసం థర్డ్ పార్టీ కంపెనీలు లేదా ఏజెంట్లను సందర్శించడం లేదా సంప్రదించకుండా సంబంధిత వారిని హెచ్చరిస్తున్నట్లు పేర్కొంది. ఎందుకంటే ఇది వారి ఆర్థిక డేటాను బహిరంగపరచవచ్చు. అలాగే, సంస్థలకు అధికారం ఇవ్వదు. క్లెయిమ్ దాఖలు, బదిలీలు, కేవైసీ అప్‌డేట్, ఫిర్యాదుల ప్రక్రియతో సహా అన్ని ఈపీఎఫ్‌వో సేవలు పూర్తిగా ఉచితం. సులభంగా అందుబాటులో ఉండే ఈ సేవల కోసం థర్డ్‌పార్టీ ఏజెంట్లకు లేదా సైబర్ కేఫ్‌లకు ఎటువంటి రుసుము చెల్లించవద్దని సభ్యులను ఈపీఎఫ్‌వో కోరింది. సహాయం కోసం, సభ్యులు అధికారిక వెబ్‌సైట్ లో జాబితా చేయబడిన ప్రాంతీయ కార్యాలయాలలో ఈపీఎఫ్‌వో హెల్ప్‌లైన్‌లు లేదా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లను లను కూడా సంప్రదించవచ్చని తెలిపింది. కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటన ప్రకారం.. బలమైన ఫిర్యాదు, పర్యవేక్షణ, పరిష్కార వ్యవస్థను కలిగి ఉంది. దీనిలో సభ్యుల ఫిర్యాదులను (సెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్) లేదా (గ్రీవెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసి, వాటిని సకాలంలో పరిష్కరించే వరకు పర్యవేక్షిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలోలో మొత్తం 16,01,202 ఫిర్యాదులు మరియు లో 1,74,328 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో 98 శాతం ఫిర్యాదులను కాలపరిమితిలోపు పరిష్కరించారు.

# కేంద్రం కీలక నిర్ణయం.. కొత్త ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు

దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. వేడి ప్రాంతాలలో.. ఎయిర్ కండిషనర్లు చాలా విద్యుత్తును వినియోగిస్తాయి. వేడి ప్రాంతాలలో ప్రజలు తమని 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు సెట్ చేసుకోవచ్చు. చల్లని ప్రాంతాలలో ప్రజలు తమ ని 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువకు సెట్ చేసుకోవచ్చు. దీనివల్ల విద్యుత్ ఆదా అవుతుంది. సాధారణంగా 23-24 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఒక వ్యక్తికి అనుకూలంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎయిర్ కండిషనింగ్ నిబంధనలను రూపొందించాలని యోచిస్తోంది. దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. అంటే నుండి కనిష్ట ఉష్ణోగ్రత 20 డిగ్రీల సెల్సియస్, గరిష్ట ఉష్ణోగ్రత 28 డిగ్రీల సెల్సియస్. మీరు 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతను పొందలేరు. అదేవిధంగా మీరు 28 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతను పెంచలేరు. కేంద్ర ప్రభుత్వం అలాంటి నియమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.



**కొన్ని దేశాలు ఇలాంటి నియమాలు:** అమెరికా, స్పెయిన్, జపాన్, సింగపూర్, ఆస్ట్రేలియా మొదలైన కొన్ని దేశాలలో ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు అమలులో ఉన్నాయి. జపాన్‌లో ప్రభుత్వ భవనాలు 28 డిగ్రీల సెల్సియస్‌గా ప్రమాణీకరించారు. అమెరికాలో ఇళ్లలో ఏసీ ఉష్ణోగ్రతలను 26 డిగ్రీల సెల్సియస్‌గా సెట్ చేయాలని సిఫార్సు చేయబడింది. అయితే ఇది తప్పనిసరి కాదు. సింగపూర్, ఆస్ట్రేలియాలలో ఏసీని 24 నుండి 26 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచాలని మార్గదర్శకం. స్పెయిన్‌లో కొంత ఆసక్తికరమైన నియమం ఉంది. ఇక్కడ వేసవిలో ఏసీ ఉష్ణోగ్రతను 27 డిగ్రీల కంటే తక్కువగా సెట్ చేయకూడదు. శీతాకాలంలో ఏసీ ఉష్ణోగ్రత 19 డిగ్రీల కంటే ఎక్కువగా ఉండకూడదు.

**ఎంత విద్యుత్తు ఆదా అవుతుంది?**

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రకారం.. ఏసీ ఉష్ణోగ్రతను 20-24 డిగ్రీల సెల్సియస్‌కు సెట్ చేయడం వల్ల 26 శాతం విద్యుత్ ఆదా చేయవచ్చు. ఉష్ణోగ్రత పెరిగిన ప్రతి డిగ్రీకి విద్యుత్ పొదుపు 6 శాతం పెరుగుతుందని చెబుతున్నారు.

# ప్రణాళికతో మెరుగదల సాధ్యం.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడం చాలా సింపుల్

ఆర్థిక నిర్ణయాలు చిన్నవైనా, పెద్దవైనా తరచూ ఒక కీలకమైన అంశం మీద ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది పరిపాటిగా మారింది. అయితే బ్యాంకులు ఇటీవల క్రెడిట్ స్కోర్ ఆధారంగా రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో క్రెడిట్ స్కోర్ మెరుగుదల నిపుణులు చెప్పే టిప్స్‌ను ఓ సారి తెలుసుకుందాం. ఒక వ్యక్తి డబ్బు నిర్వహణ, క్రెడిట్ నిర్వహణ, ఖర్చు తనిఖీ వంటి అంశాలపై ఆధారపడి క్రెడిట్ స్కోర్ ఉంటుంది. అయితే క్రెడిట్ స్కోర్‌పై ప్రజలకు అవగాహన పెరుగుతున్నా కొన్ని తప్పుల వల్ల స్కోర్ గణనీయంగా పడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్ స్కోరు అనేది కేవలం ఒక సంఖ్య కాదని, రుణగ్రహీత క్రెడిట్ ప్రవర్తన, తిరిగి చెల్లించే అలవాట్లతో పాటు మొత్తం ఆర్థిక విశ్వసనీయతను సూచిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు ఆర్థిక విశ్వసనీయతకు ఒక స్నాప్‌షాట్‌ను అందిస్తున్నప్పటికీ అవి మీరు ఆర్థికంగా అప్రమత్తంగా ఉండటానికి, మీ స్టేటస్ గురించి తెలుసుకోవడంలో సహాయపడే సాధనంగా కూడా పనిచేస్తాయి. క్రెడిట్ విలువను ప్రభావితం చేసే అంశాలను అర్థం చేసుకోవడం ప్రారంభం మాత్రమే, ఆ జ్ఞానం రోజువారీ ఆర్థిక నిర్ణయాలలో ఎలా వర్తింపజేయాలనే విషయం చాలా మందికి తెలియదు. కొత్త క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ను అంచనా వేయడం, రుణం కోసం ప్రణాళిక వేయడం లేదా నెలవారీ ఖర్చులను నిర్వహించడం వంటి వాటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. బలమైన క్రెడిట్ ప్రొఫైల్, ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్ స్థిరమైన క్రెడిట్ క్రమశిక్షణ ద్వారా నిర్మితమవుతాయి. సకాలంలో, పూర్తిగా బకాయిలను చెల్లించడం అనేది ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించాలని సూచిస్తున్నారు. అలాగే సకాలంలో చెల్లింపులు రుణదాతలకు విశ్వసనీయతను సూచిస్తాయి. భవిష్యత్తులో మెరుగైన క్రెడిట్ సౌకర్యాలకు మార్గం సుగమం చేస్తాయి. క్రెడిట్ స్కోర్




ఎడ్యుకేషన్ కూడా చురుకైన క్రెడిట్ నిర్వహణను ప్రోత్సహిస్తుంది. క్రెడిట్ నివేదికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా వ్యత్యాసాలను గుర్తించవచ్చు. అలాగే వారి పురోగతిని ట్రాక్ చేయవచ్చు. దేశవ్యాప్తంగా క్రెడిట్ యాక్సెస్ విస్తరిస్తున్నందున ఆర్థిక అవగాహనను బలోపేతం చేయడానికి సంబంధించిన ప్రాముఖ్యత కూడా పెరుగుతుంది. దీనికి ప్రతిస్పందనగా, క్రెడిట్ బ్యూరోలు, రుణదాతలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఆర్థిక సమాచారాన్ని సరళీకృతం చేయడానికి, బాధ్యతాయుతమైన రుణాలను ప్రోత్సహించడానికి మరియు క్రెడిట్ నివేదికలను మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నాయి.

## సిమెంట్ గిరాకీ తగ్గొచ్చు..

# డిమాండ్‌పై వర్షాల ప్రభావం




రుతుపవనాల కదలికలతో ఈసారి వర్షాకాలం ముందుగానే రావడం వల్ల మార్కెట్‌లో సిమెంట్ గిరాకీ ప్రభావితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇండియా రేటింగ్స్ చెప్తున్నది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) సిమెంట్ డిమాండ్ దాదాపు 75 శాతానికి పరిమితమైందని, అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2023-24) ఇది 77 శాతంగా ఉన్నదని గుర్తుచేస్తున్నది. ఈ క్రమంలో వర్షాల ప్రభావంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) కూడా సిమెంట్ గిరాకీ సన్నగిల్లే వీలుందని అంటున్నది.

**అధిక సరఫరాతో..**

మార్కెట్‌లోకి డిమాండ్‌కు మించి సిమెంట్ సరఫరా కావడంతో దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో సిమెంట్ ధరలు కొంతమేర పడిపోయినట్టు వ్యాపార, పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. తూర్పు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నట్టు తేలింది. సహజంగానే వర్షాలు పడితే నిర్మాణ పనులు ఆగిపోతాయి. ఇండ్లు, ఇతర ప్రాజెక్టులు నిలిచిపోతాయి. దీంతో వర్షాకాలంలో ఎప్పుడైనా సిమెంట్‌కు గిరాకీ తక్కువే. అయితే ఈ ఏడాది వర్షాకాలం ముందుగానే వచ్చింది. మే నెలలోనే చాలాచోట్ల వర్షాలు విస్తారంగా పడటం మొదలైంది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో అమ్మకాలు తగ్గిపోయాయి. దీనికితోడు కంపెనీలు ఉత్పత్తిని పెద్ద ఎత్తున మార్కెట్‌లోకి తీసుకురావడంతో రేట్లు కూడా పడిపోయినట్టు చెప్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో 5 నుంచి 6 శాతానికే వృద్ధిరేటు పరిమితమైంది. 2020-21 కరోనా సమయంలో తర్వాత ఈ స్థాయి వృద్ధి కనిపించడం ఇదే.

# ఎంఎస్‌ఎంఈ పాలసీ హుళక్కే!



**ముందుకు కదలని మార్గదర్శకాల ఫైలు**

**సచివాలయం నుంచి పరిశ్రమల శాఖకు తిరిగొచ్చిన వైనం**

**రాయితీలకు రేవంత్ సర్కారు మంగళం?**

**కనీస ప్రోత్సాహకాలూ కల్పించలేని దుస్థితి**

రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్‌ఎంఈ)లకు సంబంధించిన కొత్త పాలసీని అమలు చేయకుండా ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను డైలమాలోకి నెట్టింది. ఎంఎస్‌ఎంఈ-2024 పాలసీ మార్గదర్శకాల ఫైలును సచివాలయం నుంచి తిరుగు టపాలో మళ్లీ పరిశ్రమల శాఖకే చేరింది. గతంలో బీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టిన 'టీఎస్-ఐపాస్' చట్టంలోని అంశాలనే స్వల్ప మార్పులతో కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీలో చేర్చారు. ఇది అమల్లోకి రావాలంటే ప్రభుత్వం తగిన మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులివ్వాలి. కానీ 8 నెలలు దాటినా కాలేదు.

**ఉద్దేశపూర్వక జాప్యమే?**

ఎంఎస్‌ఎంఈ పాలసీని అమలు చేస్తే పరిశ్రమలకు అనుమతులు, సబ్సిడీలు ఇవ్వాల్సి వస్తుంది. అందుకే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆ పాలసీని జాప్యం చేస్తున్నట్టు కనిపిస్తున్నది. నిధుల కొరత వల్ల పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కల్పించే పరిస్థితి లేనందునే ఈ విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం.. రూ.3 లక్షల్లోపు పెట్టుబడితో చిన్నతరహా పరిశ్రమలు, వ్యాపారాలు పెట్టుకునేవారికి 'యువ వికాసం' పథకం కింద 60 నుంచి 80% వరకు రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. అలా ఆ పథకాన్ని కొంత కాలంపాటు అమలు చేసి ఎంఎస్‌ఎంఈ పాలసీని ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించబోతున్నదని, అందుకే మార్గదర్శకాల ఫైలులో పురోగతి లేదన్న ప్రచారం జరుగుతున్నది. కానీ యువ వికాసానికి, ఎంఎస్‌ఎంఈ పాలసీకి చాలా తేడా ఉన్నది. ప్రభుత్వం ఈ రెండింటికీ ముడిపెట్టి పారిశ్రామిక రాయితీల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని పలువురు విమర్శిస్తున్నారు.

**పడకేసిన పరిశ్రమల శాఖ**

దేశంలో ఏర్పాటయ్యే పరిశ్రమల్లో 95 శాతానికిపైగా రూ.10 కోట్లలోపు పెట్టుబడితో కూడిన ఎంఎస్‌ఎంఈలే. రాష్ట్రంలో ఇలాంటి పరిశ్రమల ఏర్పాటుకు టీజీఐఐసీతోపాటు పరిశ్రమల శాఖ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. భారీ పరిశ్రమలకు క్యాబినెట్ ద్వారా అనుమతులు మంజూరవుతాయి. కాగా, కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీకి మార్గదర్శకాలు వచ్చేదాకా ప్రస్తుత పాలసీనే కొనసాగించాల్సి ఉంటుంది. అయినప్పటికీ పాత పాలసీకి అనుగుణంగా అనుమతులు ఇవ్వడాన్ని పరిశ్రమల శాఖ అధికారులు నిలిపివేశారు. ప్రోత్సాహకాల్లో చేసిన మార్పులనే కారణంగా చూపుతున్నారు.

**దీంతో పరిశ్రమల శాఖకు పనిలేకుండా పోయింది.**

టీ-ఐడియా' పథకం కింద తయారీ సంస్థలకు మూలధన పెట్టుబడిలో కనీస రాయితీ 25%, గరిష్ఠ రాయితీ రూ.30 లక్షలు.

మహిళల యాజమాన్యంలోని ఎంఎస్‌ఎంఈలకు 20% అదనపు రాయితీ, గరిష్ఠ రాయితీ రూ.20 లక్షలు.

ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు. 20% ఎంఎస్‌ఎంఈలకు కేటాయింపు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తీసుకునే బ్యాంక్ రుణాలకు ప్రభుత్వమే పూచీకత్తు.

'టీ-ప్రైడ్' పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు 50% రాయితీ. గరిష్ఠ రాయితీ పరిమితి కోటి రూపాయలకి పెంపు.

## ఆన్‌లైన్ ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్..

# ఈ చిట్కాలు పాటించాల్సిందే..!



ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలు దేశంలో పొదుపును పెంచుకోవడానికి నమ్మదగిన మార్గంగా ఉంటుంది. ఎఫ్‌డీ ద్వారా ముందుగా నిర్ణయించిన వడ్డీ రేటుతో నిర్ణీత వ్యవధిలో సొమ్మును డిపాజిట్ చేస్తూ ఉంటూ ఉంటారు. ఎఫ్‌డీ చేయాలంటే కచ్చితంగా బ్యాంకుకు వెళ్లాలని అందరూ అనుకుంటూ ఉంటారు. అయితే ఆన్‌లైన్ ద్వారా ఎఫ్‌డీ ఖాతా తీసుకోవచ్చని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు సురక్షితమైన, అత్యంత ప్రభావవంతమైన పొదుపు ఎంపికల్లో ఒకటిగా పరిగణిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ మెచ్యూర్ అయిన తర్వాత కాంపౌండ్ వడ్డీతో పాటు అసలు మొత్తాన్ని ఇస్తారు. ఇంట్లో నుంచే ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఖాతా తెరవచ్చని నిపుణుల చెబుతున్నారు. అయితే ఇలా ఖాతా తెరిచే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎఫ్‌డీ తెరవడానికి ముందు, వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో వడ్డీ రేట్ల గురించి తెలుసకోవాలి. ముఖ్యంగా మెచ్యూరిటీ సమయంపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు ఇప్పటికే కస్టమర్ అయితే మీ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వాలి. కొత్త వినియోగదారులు వ్యక్తిగత వివరాలను అందించడం ద్వారా, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి ఖాతాను సృష్టించుకోవాలి. బ్యాంక్ వెబ్‌సైట్ లేదా యాప్‌ని సందర్శించండి, మీ వివరాలు, డాక్యుమెంట్స్ సమర్పించి కొత్త ఖాతాను తెరవాలి. వీడియో ద్వారా కేవైసీ పూర్తి చేయాలి. లాగిన్ అయిన తర్వాత బ్యాంక్ డాష్‌బోర్డ్‌లో "ఫిక్స్‌డ్ డిపాజిట్" లేదా "డిజిటల్ ఎఫ్‌డీ" విభాగాన్ని గుర్తించాలి. మీరు తెరవాలనుకుంటున్న ఎఫ్‌డీ రకాన్ని బట్టి క్యుములేటివ్, నాన్-క్యుములేటివ్ లేదా పన్ను ఆదా వంటి ఎంపికలను ఎంచుకోవాలి. మీ ఆధార్ నంబర్, పాన్, నామినీ సమాచారం, మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న మొత్తం వంటి అవసరమైన వివరాలను నమోదు చేయాలి. మీ వివరాలను ధృవీకరించిన తర్వాత నెట్ బ్యాంకింగ్, యూపీఐ లేదా ఏదైనా ఇతర మద్దతు ఉన్న ఆన్‌లైన్ పద్ధతి ద్వారా చెల్లింపు చేయాలి. పూర్తయిన తర్వాత మీ ఎఫ్‌డీ అధికారికంగా బుక్ చేస్తారు. అయితే ఎఫ్‌డీ దరఖాస్తును పూర్తి చేసే ముందు నిబంధనలు, షరతులను సమీక్షించాలి. ముందస్తు ఉపసంహరణ జరిమానాలు, వడ్డీ చెల్లింపు ఫ్రీక్వెన్సీ, పునరుద్ధరణ ప్రత్యామ్నాయాలపై శ్రద్ధ వహించాలని నిపుణులు చెబుతున్నారు.

# 23 సార్లు చెంప దెబ్బలు కొట్టా!



మెగాస్టార్ చిరంజీవి – రాధికాలది ప్రత్యేకమైన జోడీ. ఇద్దరు కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించారు. వ్యక్తిగతంగానూ మంచి స్నేహితులు. తాజాగా రాధిక కెరీర్ ప్రారంభంలో చోటు చేసుకున్న ఓ ఆసక్తికర సంఘటనను గుర్తు చేసు కున్నారు. -న్యాయం కావాలి- సినిమా షూటింగ్ సమయంలో ఓ సన్నివేశం కోసం రాధిక చిరంజీవిని ఏకంగా 23 సార్లు చెంపదెబ్బలు కొట్టాల్సి వచ్చిందన్నారు. ఆ సన్నివేశం వివరాల్లోకి వెళ్తే కథా పరంగా రాధిక పాత్ర చిరంజీవిని కొట్టాల్సి ఉంటుంది. అయితే ఆ సీన్ పర్ఫెక్ట్‌గా రావాలని దర్శకుడు పదే పదే రీటేక్‌లు తీసుకున్నారట. అందాల జ్యోతి స్టన్నింగ్ లుక్ దాంతో రాధిక దాదాపు 23 సార్లు చిరంజీవి చెంపపై కొట్టారు. ఆ దెబ్బల ధాటికి మెగాస్టార్ చెంపలు ఎర్రబడిపో యాయట. అనంతరం షూటింగ్ విరామ సమయంలో చిరంజీవి దగ్గరకు వెళ్లి రాధిక క్షమాపణలు కూడా కోరారని తెలిపారు. వృత్తి పట్ల చిరంజీవికి ఉన్న అంకితభావం అప్పట్లోనే అందరినీ ఆశ్చర్యపరిచేదని కొనియాడారు. చిరంజీవి ఎంతటి అగ్ర నటులైనా? తోటి నటీనటులతో ఎంతో సరదాగా ఉంటారని వెల్లడించారు. షూటింగ్ సమయంలో జరిగిన ఇలాంటి కష్టమైన అనుభవాలను కూడా చిరంజీవి ఎంతో హుందాగా స్వీకరించే వారన్నారు. 23 సార్లు కొట్టినా కోపం తెచ్చుకోలేదు. సీన్ బాగా రావాలని ప్రోత్సహించారని రాధిక చెప్పుకొచ్చారు. ఈ ఘటన జరిగిన నాటి నుండి నేటి వరకు ఇద్దరి మధ్య స్నేహం మరింత బలపడింది తప్ప ఏనాడూ తగ్గలేదన్నారు. నటనలోనే కాదు. వంట గదిలో కూడా చిరంజీవి అద్భుతాలు చేస్తారని రాధిక మరో ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. చిరంజీవి దోశెలు వేయడంలో నిజంగానే మాస్టర్ అని ప్రశంసించారు. షూటింగ్ విరామాల్లో లేదా సెలబ్రిటీ గెట్-టుగెదర్‌లలో చిరంజీవి స్వయంగా దోశెలు వేసి అందరికీ వడ్డిస్తారన్నారు. ఆయన వేసే దోశెల రుచి మరెక్కడా దొరకదని సంతోషంగా వ్యక్తం చేసారు. మెగాస్టార్ కు వంట చేయడం అంటే ఆసక్తే. ముఖ్యంగా ఆయన స్వయంగా కనిపెట్టిన -చిరంజీవి దోశె-కు ఇండస్ట్రీలో చాలా మంది అభిమానులు ఉన్నారు. అప్పుడప్పుడు చిరంజీవి తనకు బాగా కావాల్సిన స్నేహితులకు స్పెషల్ దోశెను తినిపిస్తుంటారు. ఒక నటుడిగా కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్న చిరంజీవి ఆప్యాయతతో తోటి నటులను కూడా మెప్పించడం మెగాస్టార్ గొప్పత నానికి నిదర్శనం. వెండితెరపై చూసే గ్లామర్ వెనుక నటీనటులు పడే కష్టం వారు పంచుకునే అనుబంధాలు ఎంతో విలువైనవి. ప్రస్తుతం చిరంజీవి హీరోగా బాబి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అలాగే -విశ్వంభర- షూటింగ్ కూడా పూర్తి చేసారు. కానీ రిలీజ్ తేదీ మాత్రం ఇంకా ప్రకటించలేదు.

## హీరోల డూప్స్, ఫేస్ స్వాప్.. జేడీ చక్రవర్తి ఉద్దేశం ఏంటి?



ఆ విషయాలు దర్శకులకు, నిర్మాతలకు, మొత్తం ఇండస్ట్రీకి తెలియవా అనే ప్రశ్నను కూడా ఆయన లేవనెత్తారు.

టాలీవుడ్ లో టెక్నాలజీ వినియోగం, హీరోల పనితీరుపై నటుడు, దర్శకుడు జేడీ చక్రవర్తి లేటెస్ట్ గా చేసిన కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. సినిమా షూటింగ్స్ లో డూపులు, ఫేస్ స్వాప్ లు, వీఎఫ్ఎక్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో జరుగుతున్న వాస్తవాలు స్పష్టంగా చెప్పినట్లుగా కొంతమంది నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన జేడీ చక్రవర్తి, కొంతమంది హీరోలు షూటింగ్ కు పూర్తి స్థాయిలో హాజరుకాకపోయినా, క్లోజ్ అప్ షాట్లు, డూపులు, ఫేస్ స్వాప్ టెక్నాలజీ సహాయంతో సినిమాలను పూర్తి చేస్తున్నారని అన్నారు. ఆ విషయాలు దర్శకులకు, నిర్మాతలకు, మొత్తం ఇండస్ట్రీకి తెలియవా అనే ప్రశ్నను కూడా ఆయన లేవనెత్తారు. అందాల జ్యోతి స్టన్నింగ్ లుక్ అయితే ఇలాంటి పరిస్థితుల్లో కూడా వాళ్లతో ఎందుకు సినిమాలు చేస్తున్నారు అంటే, ఒకటే కారణం.. అది సదరు హీరోకు ఉన్న మార్కెట్ అని స్పష్టం చేశారు. 'ఒక హీరోకి మార్కెట్ ఉంటే నిర్మాతలు డబ్బు పెట్టడానికి వెనుకాడరు. వాళ్లకు లాభం వస్తుందనే నమ్మకం ఉంటుంది. కాబట్టి షూటింగ్ ఎలా జరిగింది ఎవరు ఎంత పనిచేశారు? అనే విషయాల కంటే చివరికి సినిమా ఎంత కలెక్షన్లు తెచ్చింది అనేది ముఖ్యం' అని జేడీ చక్రవర్తి తెలిపారు. ప్రేక్షకుల దృష్టిలో కూడా ఆ విషయాలు పెద్దగా ప్రభావం చూపవని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఆడియన్స్ చాలా సింపుల్. వారికి సినిమా కంటెంట్ నచ్చితే చూస్తారు, లేదంటే వదిలేస్తారు. ఎవరు డూప్ వేశారు, ఎక్కడ ఫేస్ స్వాప్ చేశారు, గెడ్డం దగ్గర వీఎఫ్ఎక్స్ వాడారు అనే విషయాలు వాళ్లు పెద్దగా పట్టించుకోరు' అని చెప్పారు. ఇప్పటికే కొన్ని సినిమాల ప్రమోషన్స్ లో నిర్మాతలు, దర్శకులు పలు విషయాలు చెబుతుంటారని అన్నారు. సినిమాకి ఆరు నెలలు వీఎఫ్ఎక్స్ పని చేశామని, ఇంత ఖర్చు పెట్టామని చెప్పడం సాధారణంగా మారిందని ఆయన గుర్తుచేశారు. అంటే టెక్నాలజీ వినియోగం గురించి వాళ్లే ఓపెన్ గా చెబుతున్నారని, అందులో దాచి పెట్టే అంశం ఏమీ లేదని తెలిపారు. ప్రస్తుతం జేడీ చక్రవర్తి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొంతమంది ఆయన కామెంట్స్ కు మద్దతు ఇస్తున్నారు. ఇండస్ట్రీలో జరుగుతున్న వాస్తవాలు ధైర్యంగా చెప్పారని మరికొందరు అంటుంటే, ఇంకొందరు మాత్రం హీరోలపై ఆ విధంగా కామెంట్స్ చేయడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా జేడీ చక్రవర్తి కామెంట్స్ సినిమా ప్రొడక్షన్ లో మార్పులు, టెక్నాలజీపై ఆధారపడుతున్న విధానాలు, అలాగే ప్రేక్షకుల టేస్ట్.. మరోసారి చర్చకు దారితీశాయి. ఏదేమైనా కంటెంట్ స్ట్రాంగ్ గా ఉంటే ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తారనే విషయాన్ని జేడీ చక్రవర్తి మరోసారి స్పష్టం చేసినట్లు అర్థమవుతోంది.



## ముహూర్తం రెడీ.. విజయ్ 'జన నాయగన్' రిలీజ్ డేట్!

ఇక ఈ సినిమాను కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాత మారుతారని మధ్యలో రూమర్స్ వచ్చినా, అవేవీ నిజం కాదని తేలిపోయింది.

తమిళ స్టార్ హీరో విజయ్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'జన నాయగన్' విడుదలకు ముహూర్తం కుదిరింది. సెన్సార్ చిక్కులు దాటుకుని, రివైజింగ్ కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మే 8న ఈ సినిమా థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధమైంది. రాజకీయ సమీకరణాల మధ్య కాస్త ఆలస్యమైనా, ఎట్టకేలకు లైన్ క్లియర్ అవ్వడంతో తలపతి అభిమానులు సంబరాలు మొదలుపెట్టారు. మే 4 ఎన్నికల ఫలితాల తర్వాత వచ్చే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి. ఆ విశేషాలు చూద్దాం.. ఎట్టకేలకు వీడిన సెన్సార్ చిక్కులు: గత నాలుగు నెలలుగా 'జన నాయగన్' సినిమా విడుదల కోసం తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజకీయ కారణాలు, సెన్సార్ అభ్యంతరాల వల్ల వాయిదా పడుతూ వచ్చిన ఈ మూవీకి ఎట్టకేలకు లైన్ క్లియర్ అయ్యింది. రివైజింగ్ కమిటీ సూచించిన కట్స్ మరియు మ్యూట్స్‌కు దర్శక నిర్మాతలు అంగీకరించడంతో, సెన్సార్ సర్టిఫికెట్ ఇవాళో రేపో చేతికి అందనుంది. దీంతో మే 8న గ్రాండ్ రిలీజ్‌కు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఫలితం ఏదైనా ఫ్యాన్స్ జోష్ తగ్గదు: మే 4న తమిళనాడు ఎన్నికల ఫలితాలు రానున్నాయి. ఒకవేళ విజయ్ పెట్టిన టీవీకే పార్టీ మంచి ఫలితాలు సాధిస్తే, 'జన నాయగన్' విజయోత్సవం రెట్టింపు అవుతుంది. ఫలితాలు ఎలా ఉన్నా, వెండితెరపై తమ అభిమాన హీరోని చూడటానికి ఫ్యాన్స్ సిద్ధంగా ఉన్నారు. అయితే సమయం తక్కువగా ఉండటంతో భారీ ఈవెంట్లు చేసే అవకాశం లేకపోయినా, థియేటర్ల దగ్గర మాత్రం కోలాహలం ఖాయంగా కనిపిస్తోంది. బ్యానర్ మార్పు లేనట్టే: ఇక ఈ సినిమాను కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాత మారుతారని మధ్యలో రూమర్స్ వచ్చినా, అవేవీ నిజం కాదని తేలిపోయింది. ఒకవేళ మే 8న విడుదల కుదరకపోతే మే చివరి వారంలో కానీ, లేదా జూన్ 4న కానీ రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారు. ఎందుకంటే జూన్ 4న రావాల్సిన 'టాక్సిక్' మూవీ వాయిదా పడటంతో ఆ డేట్ ఖాళీగా ఉంది. ఏదేమైనా మే 8నే ఫిక్స్ అని చెన్నై వర్గాల సమాచారం. మన దగ్గర మేజిక్ చేస్తుందా?: తమిళంలో ఈ సినిమాపై విపరీతమైన క్రేజ్ ఉన్నప్పటికీ, తెలుగులో మాత్రం కొన్ని అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే ఇది బాలకృష్ణ హిట్ సినిమా 'భగవంత్ కేసరి'కి రీమేక్ అని ప్రచారం జరుగుతోంది. ఆల్రెడీ మనవాళ్లు చూసిన కథ కావడం వల్ల తెలుగు ఆడియన్స్ ఏ మేరకు ఆదరిస్తారనేది ఆసక్తికరంగా మారింది. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, మమిత బైజు, బాబీ డియోల్, ప్రకాష్ రాజ్ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో ఉన్నారు. భారీ ఓటీటీ డీల్స్ చేజారడం, కొన్ని సీన్లు లీక్ అవ్వడం వంటి సమస్యలు ఎదురైనా.. విజయ్ క్రేజ్ ముందు అవేవీ నిలబడవని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్ కానుంది. ఎట్టకేలకు అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో, మే 8న బాక్సాఫీస్ వద్ద 'జన నాయగన్' సునామీ మొదలవ్వబోతోంది. మరి ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామా విజయ్‌కు ఎలాంటి సక్సెస్ అందిస్తుందో వేచి చూడాలి!

## కావాల్సినంత టాలెంట్.. మరి పోలిశెట్టి ఎందుకిలా?



టాలీవుడ్ లో కంటెంట్ బేస్డ్ సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోల్లో నవీన్ పోలిశెట్టి ఒకరు. తనదైన కామెడీ, టైమింగ్, నేచురల్ యాక్టింగ్ తో ఆకట్టుకుంటూ వరుస విజయాలు అందుకుంటున్నా.. ఆయన కెరీర్ కు సంబంధించి 'ఇంత టాలెంట్, స్టామినా ఉన్నప్పటికీ ఎందుకు సినిమాల మధ్య ఇంత గ్యాప్ తీసుకుంటున్నారు?' అనే ఒక ప్రశ్న మాత్రం తరచూ వినిపిస్తోంది. నిజానికి బీటెక్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన నవీన్, యాక్టింగ్ పై ఇంట్రెస్ట్ తో ఉద్యోగాన్ని వదిలి ముంబైకి వెళ్లడం కెరీర్ లో టర్నింగ్ పాయింట్ అయ్యింది. థియేటర్, స్టాండప్ కామెడీ ద్వారా తన టాలెంట్ పెంచుకుని చిన్న పాత్రలతో సినీ జర్నీ ప్రారంభించారు. లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, 1: నేనొక్కడినే సినిమాల్లో కనిపించిన ఆయనకు అసలైన బ్రేక్ ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయతో వచ్చింది. ఆ చిత్రంలో హీరోగా నటించి విమర్శకుల ప్రశంసలతో పాటు మంచి కమర్షియల్ విజయాన్ని అందుకున్నారు. తర్వాత బాలీవుడ్ లో చిచ్చోరే సినిమాలో నటించి అక్కడ కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక జాతి రత్నాలు సినిమా ఆయన కెరీర్ ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ కామెడీ ఎంటర్టైనర్ భారీ హిట్ సాధించి నవీన్ ను స్టార్ హీరోల జాబితాలో నిలబెట్టింది. అనంతరం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. రీసెంట్ గా అనగనగా ఒక రాజు చిత్రం రూ.100 కోట్ల క్లబ్ లో చేరడంతో.. వరుసగా నాలుగు విజయాలతో నవీన్ మంచి ఫామ్‌లో ఉన్నారు. ఇప్పుడు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నెక్స్ట్ సినిమా చేయనున్నారు. అంతా బాగానే ఉన్నా.. నవీన్ కెరీర్ లో ఒక విషయం ఏమిటంటే.. సినిమాల మధ్య గ్యాప్. సాధారణంగా మిడ్ రేంజ్ బడ్జెట్ సినిమాలు చేసే ఆయన, ఏడాదికి కనీసం రెండు సినిమాలు చేయగల స్టామినీ ఉన్నప్పటికీ, ప్రతి ప్రాజెక్ట్ మధ్య ఎక్కువ సమయం తీసుకుంటున్నారు. దీంతో ఎప్పటికప్పుడు చర్చ జరుగుతూనే ఉంటుంది. దీనికి ప్రధాన కారణం నవీన్ తీసుకునే కథల ఎంపిక అని తెలుస్తోంది. త్వరగా సినిమాలు పూర్తి చేయడం కంటే, కంటెంట్ ఉన్న కథలకే ప్రాధాన్యత ఇస్తారు. స్క్రిప్ట్ కు ఎక్కువ సమయం కేటాయించడం, ప్రతి సీన్ పై దృష్టి పెట్టడం వల్ల ఆలస్యమవుతుంది. ఆయన చేసే సినిమాలు వినూత్న కథలతో ఉండటంతో ప్రీప్రొడక్షన్ కు ఎక్కువ సమయం పడుతోంది. హడావుడిగా సినిమాలు చేయడం కంటే క్వాలిటీపై దృష్టి పెడుతున్నారు. మొత్తానికి పోలిశెట్టి కెరీర్ లో గ్యాప్ ఉన్నా.. ప్రతి సినిమా ప్రత్యేకంగా ఉండాలని చూసే ఆయన స్ట్రాటజీనే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. కానీ తక్కువ గ్యాప్ తో సినిమాలు చేయాలని ఫ్యాన్స్ మాత్రం కోరుకుంటూనే ఉంటారు. మరి పోలిశెట్టి.. ఫ్యూచర్ లో ఏం చేస్తారో వేచి చూడాలి.



## బ్లాక్ శారీలో సన్నని నడుము.. అందాల జ్యోతి స్టన్నింగ్ లుక్





గ్లామర్ వరల్డ్ లో ఎంతోమంది అప్సరసల నడుమ పోటీని తట్టుకోవడం అంత చిన్న విషయం కాదు. ఇక వారిలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జ్యోతి పూర్వాజ్, తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. బ్లాక్ ట్రాన్స్‌పరెంట్ శారీలో ఆమె కనిపిస్తున్న తీరు చూస్తుంటే, ట్రెడిషనల్ వేర్‌లో కూడా గ్లామర్‌ను ఎలా ఎలివేట్ చేయాలో ఆమెకు బాగా తెలుసనిపిస్తోంది. అతిగా చేయకుండా, కేవలం తన చూపులతోనే కుర్రకారును ఆకట్టుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోల్లో జ్యోతి తన నేచురల్ బ్యూటీని చాలా చక్కగా ప్రజెంట్ చేసింది. విరబోసిన జుట్టు, సింపుల్ మేకప్, మెడపై ఉన్న చిన్న టాటూ ఆమె లుక్‌కు ఒక మోడ్రన్ టచ్ ఇచ్చాయి. ముఖ్యంగా కెమెరా వైపు చూస్తూ ఆమె ఇస్తున్న స్మైల్ ఫోటోలకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. నేటి జనరేషన్ ఫ్యాషన్ ట్రెండ్స్‌ను ఫాలో అవుతూనే, శారీ కట్టులో ఉండే ఆ హుందాతనాన్ని ఎక్కడా తగ్గకుండా చూసుకుంది. డీసెంట్ అప్పీల్‌తోనే గ్లామర్ డోస్ పెంచవచ్చని ఈ క్లిక్స్‌తో నిరూపించింది. జ్యోతి పూర్వాజ్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె ప్రయాణం చాలా బలన్స్ గా సాగుతోంది. బుల్లితెరపై నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఆ తర్వాత వెండితెరపై కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ తన నటనతో ఆడియన్స్‌ను అలరిస్తోంది. కేవలం గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్రలు చేయడానికే ఆమె ప్రాధాన్యత ఇస్తోంది. ఇండస్ట్రీలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, తనకంటూ ఒక ఇమేజ్‌ను క్రియేట్ చేసుకోవడంలో ఆమె సక్సెస్ అయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో జ్యోతికి మిలియన్ల కొద్దీ ఫాలోయింగ్ ఉంది. ఆమె షేర్ చేసే ప్రతి ఫోటో కూడా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. నటిగానే కాకుండా ఒక ఫ్యాషన్ ఐకాన్‌గా కూడా ఆమె ఎదుగుతోంది. ఫిట్‌నెస్ విషయంలో ఆమె తీసుకుంటున్న జాగ్రత్తలు ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. తన లుక్స్‌తో ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని చూపిస్తూ ఫ్యాన్స్‌ను థ్రిల్ చేస్తోంది. ముఖ్యంగా యువతలో ఆమెకు ఉన్న క్రేజ్ ఈ మధ్య కాలంలో బాగా పెరిగింది. మరి అమ్మడు ఈ గ్లామర్ తో ఎలాంటి ఆఫర్లు అందుకుంటుందో చూడాలి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559